ఈనాడు అమరావతి
ఎన్టీఆర్

ఆదివారం ఆగస్టు 30, 2026

మొక్కలు లేవు.. ముచ్చటా లేదు...

బెంజ్‌సర్కిల్ పైవంతెన పిల్లర్లకు రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన కుండీల్లో మొక్కలు కనిపించడంలేదు. నిర్వహణ లోపం కారణంగా చాలా వరకూ డబ్బాలే కనిపిస్తున్నాయి. డ్రిప్ ఇరిగేషన్ సైతం సరిగా పనిచేయక కొన్ని మొక్కలు ఎండిపోగా.. చాలా వరకు చనిపోతున్నాయి. అయినా కనీసం కొత్తమొక్కలు ఏర్పాటు చేయడంలేదు. నిర్మలా కూడలి నుంచి మహానాడు కూడలివైపు వంతెన కింద పరిస్థితిది. - **ఈనాడు,అమరావతి**

నిత్యమై తెలుగు.. నిఖిలమై వెలుగు

ఏపీ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గిడుగు వేంకట రామమూర్తి పంతులు జయంతి వేడుకలను విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళా వేదికలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కందుల దుర్గేష్.. తెలుగు వైభవానికి గిడుగు చేసిన అపూర్వ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా 19 మంది ప్రముఖులకు 'తెలుగు భాషా పురస్కారాలు-2026' మంత్రి అందజేశారు.

- **విజయవాడ సాంస్కృతికం**

అరాచకంగా వండేస్తూ.. అనారోగ్యాన్ని వడ్డిస్తూ..

- ప్రైవేటు హోటళ్లలో దారుణంగా వంటగదులు
- అపరిశుభ్రత, నిల్వ ఆహారం.. అన్నీ ఉల్లంఘనలే
- మొక్కుబడి జరిమానాలతో అధికారుల నిర్లక్ష్యం

విజయవాడలో అత్యధిక హోటళ్ల వంట గదుల్లో అసలు పరిశుభ్రత మాటే కనిపించదు. అందుకే అధికారులు ఎప్పుడు తనిఖీలు చేపట్టినా.. ప్రధానంగా బయటపడేది వంట గదుల్లో అపరిశుభ్రత, నిల్వ చేసిన మాంసం, కూరగాయలు, వండిన ఆహారమే. అక్కడే వండటం.. ఆ పక్కనే చెత్తను పడేయడం.. ఈగలు, దోమలు, బల్లులు, బొద్దింకలు, ఎలుకలు.. ఒకటి కాదు.. అన్ని జీవాలు అక్కడే కన్పిస్తుంటాయి. అందుకే కొద్ది కాలం కిందట నగరంలో ఓ హోటల్‌లో బిర్యానీలో బల్లి కన్పించింది. మరో హోటల్‌లో ఇలాగే ఓ జెర్రి కన్పించింది. ఇక మళ్లీ మళ్లీ వాడే నూనెలు, ప్రమాదకర రంగులు.. ప్రజల ప్రాణాలనే హరిస్తున్నాయి.

– ఈనాడు, అమరావతి

ఫ్రిజ్‌లో మాంసం నిల్వ

35 వేల పైమాటే..

ఉమ్మడి కృష్ణాలో 35 వేలకుపైగా హోటళ్లు, మెస్‌లు, టిఫిన్ సెంటర్లున్నాయి. వీటిలో 80 శాతంపైగా వంట గదుల్లో, ఆహారం తయారీ ప్రాంతాల్లో పరిశుభ్రత ఊసేలేదు. తాజాగా నగరపాలిక అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లు, జ్యూస్ షాపులు, టీస్టాళ్లలో తనిఖీలు చేయగా.. నిబంధనల ఉల్లంఘనలు కనిపించాయి. కొన్ని హోటళ్లలో వంట గదులు దారుణంగా ఉండడంతో.. జరిమానాలు వేశారు.

తరచిచూస్తే దారుణం..

నగరంలోని 90 శాతంపైగా అల్పాహార హోటళ్లు, బండ్లు, పకోడీ, బజ్జీ బళ్లు వ్యాధులను వ్యాప్తిచేసే కేంద్రాలుగా మారాయి.

ప్లాస్టిక్ నిషేధమేది?

❖ అధికారికంగా ప్లాస్టిక్‌ను నిషేధించామని అధికారులు చెబుతుంటే.. చాలాచోట్ల ప్లాస్టిక్ రేపర్లను టిఫిన్ పొట్లాల్లో వాడుతున్నారు.

పేపర్లలోనే ప్యాకింగ్

❖ పకోడీ, బజ్జీ బండ్ల దగ్గర చాలా చోట్ల న్యూస్ పేపర్లలోనే వేసి ఇస్తున్నారు. కొన్ని చోట్ల మాత్రమే పేపర్‌లో ఆకు పెట్టి ఇస్తున్నారు.

వేడివేడివి పాలిథీన్‌లో

❖ వేడి సాంబారు, టీ, పాలు ఇప్పటికీ పాలిథిన్ కవర్లలోనే వేసి ఇస్తున్నారు. మధ్యాహ్నం భోజనం, బిర్యానీ.. ప్లాస్టిక్ పూత ఉన్న ప్లేట్లలో వేడివేడిగా వేసి పార్సిల్ కట్టేస్తున్నారు.

మండల కేంద్రాల్లో అధ్వానం...

బందరు నగరపాలికలో ఏళ్లుగా అసలు ప్రజారోగ్య విభాగానికి ముఖ్యఅధికారే లేరు. ఇటీవల ఒకరిని నియమించారు. జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు, ఇబ్రహీంపట్నం, గన్నవరం, గుడివాడ, పెడన, పామర్రు లాంటి పట్టణాల్లోని హోటళ్లపై అసలు అధికారుల పర్యవేక్షణే లేదు.

వాడిన నూనె మళ్లీ మళ్లీ వాడేసి..

మిగిలింది.. మర్నాడు వేడిచేసి..

❖ హోటళ్లు, కర్రీ పాయింట్లు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. ❖ నూనె పదే పదే వాడుతున్నారు. ఆహారం మిగిలిపోతే.. ఫ్రిడ్జ్‌లో పెట్టి మర్నాడు వేడిచేసి అమ్మేస్తున్నారు. ❖ మాంసాహారం నెలలుగా డీప్ ఫ్రిడ్జ్‌లలో ఉంచుతున్నారు. పాడైతే ఫ్రైచేసి ఇచ్చేస్తున్నారు. ❖ వంట గదుల్లో శుభ్రత లేక. . ఆహారంలో బొద్దింకలు, పురుగులు, బల్లులు పడుతున్న ఘటనలు కోకొల్లలు.. ❖ ప్రమాదకర టేస్టింగ్ సాల్ట్, రంగులను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు.

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: ఆదివారం సెలవు రోజైనా విద్యుత్తు బిల్లుల వసూలు కేంద్రాలు తెరచి ఉంటాయని విద్యుత్తు సంస్థ ఎస్ఈ హనుమయ్య తెలిపారు. దీంతో పాటు ఏపీసీపీడీసీఎల్ కస్టమర్ యాప్ ద్వారా ఇంటి వద్ద నుంచే విద్యుత్తు సర్వీసు నంబరును యాప్‌లో రిజిస్టర్ చేసుకుని కూడా విద్యుత్తు బిల్లులను చెల్లించవచ్చన్నారు. గూగుల్‌పే, ఫోన్ పే, అమెజాన్ పే, బిల్‌డెస్క్ యాప్‌ల ద్వారా కూడా విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చని ఎస్ఈ తెలిపారు. వినియోగదారులు గమనించాలన్నారు.

Exclusive
SSC
(Staff Selection Commission)
CGL / CHSL / MTS / GD CONSTABLES
and All other Competitive Exams
Batches on 2-9-2026 (1.30 pm - 8.00 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

కాలువలకు 9,302 క్యూసెక్కుల నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పట్టిసీమ నీటికి(గోదావరి జలాలకు), స్థానికంగా కృష్ణా నదిలో మునేటి వరద తోడైంది. దీంతో కృష్ణా డెల్టాలోని పంట కాలువలకు శనివారం నీటి విడుదలను బాగా పెంచారు. ఆంధ్రా-తెలంగాణ సరిహద్దులో కురిసిన వానలకు వైరా, కట్టలేరుల నుంచి నీరు వచ్చి చేరుతోంది. దీంతో మునేటి నుంచి ప్రకాశం బ్యారేజీకి 3,000 క్యూసెక్కుల మేర వరద నీరు వస్తోంది. ఈ క్రమంలో నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి మొత్తం 9,302 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. వీటిలో కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 5,118, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 4,012, గుంటూరు ఛానల్‌కు 172 క్యూసెక్కులు ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువ నుంచి రైవస్‌కు 2,005, ఏలూరుకు 1,302, కేఈబీకి 906, బందరు కాలువకు 905 క్యూసెక్కులు చొప్పున విడుదల చేశారు. సాయంత్రం 6 గంటలకు బ్యారేజీ వద్ద పూర్తి స్థాయిలో 12 అడుగుల నీటి మట్టం ఉంది. మునేటి వరద తాత్కాలికమేనని, ఆదివారం తగ్గవచ్చని జలవనరుల శాఖ అధికారుల అంచనాగా ఉంది.

NOTIFICATION RELEASED
SBI CLERK 9766 VACANCIES
Last Date : 31-8-2026
Qlf: Any Graduate, Age: 20-28 years
EXAMS : PRELIMS in SEP-2026, MAINS in NOV-2026
Batches on 2-9-2026 (10 am - 1 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

నీట్ పీజీ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

కానూరు: జిల్లాలో ఆదివారం జరగనున్న నీట్ పీజీ ప్రవేశ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. శనివారం నగరంలోని పీవీపీసీఎం ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, శ్రీ విజయదుర్గ ఐటీ ఇన్ఫో సొల్యూషన్స్ కేంద్రాల్లో 843 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు చేశామన్నారు. కేంద్రాల వద్ద వైద్య శిబిరాలతో పాటు ఇతర సౌకర్యాల కల్పనను ఆయన పరిశీలించారు. ఉదయం 9.30 నుంచి 12.30 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ✪ కృష్ణాజిల్లాలో కానూరు ఐయాన్ డిజిటల్ సెంటర్, గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలోనూ పరీక్షా కేంద్రాలు కేటాయించారు.

RAILWAY RECRUITMENT BOARD
ANNUAL CALENDAR RECRUITMENTS
Notification Released
JUNIOR ENGINEER 4028 VACANCIES
LAST DATE:13-9-26
NOTIFICATIONS SOON : NTPC/JE/GROUP-D/RPF/PARAMEDICAL
మా ప్రత్యేకతలు :
2000 పేజీల మెటీరియల్ (తెలుగు / ఇంగ్లీషులలో)
తెలుగు మీడియంలో క్లాసుల నిర్వహణ
అనుభవజ్ఞులైన విషయ నిపుణులచే బోధన
ప్రతిరోజూ 6 గంటల చొప్పున కోచింగ్
లైబ్రరీ సదుపాయం, ఆన్‌లైన్ మోడల్ టెస్ట్‌ల నిర్వహణ
తెలుగు మీడియం క్లాసులు ప్రారంభం 23-9-2026 (1.30pm - 8.00pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

కోరినంత ఇచ్చుకో.. కావాల్సినంత పుచ్చుకో..

- ✪ పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చిన వ్యక్తి చనిపోయినా పట్టదు
- ✪ కోర్టు ఇంజంక్షన్ ఆదేశాలిచ్చినా అడ్డగోలు రిజిస్ట్రేషన్

ఈనాడు, అమరావతి

ఉమ్మడి కృష్ణాలో అక్రమ రిజిస్ట్రేషన్ల దందా హద్దు మీరుతోంది. నిబంధనలు గాలికొదిలి మామూళ్ల కక్కుర్తితో అడ్డగోలుగా హక్కులను మార్చేస్తున్నారు. వివాదాస్పద భూములను, న్యాయస్థానాలు ఇంజంక్షన్ ఆదేశాలిచ్చిన భూములనూ ఇష్టమొచ్చినట్లు రిజిస్ట్రేషన్ చేసేస్తున్నారు. అధికారులు భారీగా ముడుపులు తీసుకుని జేబులు నింపుకొంటుంటే.. నష్టపోయిన వారేమో అర్జీలు పట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

అంతా మాఇష్టం అన్నట్లు...

✸ గన్నవరం విమానాశ్రయం పరిధిలో విలువైన 3.43 ఎకరాల భూమిని 1996లో కొన్నారు. అమ్మిన భూమికి యజమానులు ఇద్దరికి పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చినట్లు నకిలీ పత్రం సృష్టించారు. దాన్ని ఆధారంగా చేసుకుని 2023లో 2,000 గజాల భూమిని కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వాస్తవానికి పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చిన ఇద్దరిలో ఒకరు 2016లో చనిపోయారు. ఇలా చనిపోతే నిబంధనల ప్రకారం పవర్ ఆఫ్ అటార్నీ చెల్లదు. అయినా కొందరు అధికారులు, సిబ్బంది, మధ్యవర్తులు భారీగా మామూళ్లు తీసుకుని అడ్డగోలుగా కథ నడిపారు. నష్టపోయిన రైతు ఫిర్యాదుతో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటికీ అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయలేదు.

భారీగా ముడుపులు

✸ జగ్గయ్యపేట పరిధి తొర్రగుంటపాలెంలో ఓ కుటుంబం 50 ఏళ్లుగా ఉంటోంది. వారికి ఇళ్ల స్థలాల హక్కు స్వాధీన పత్రాలు ఉన్నాయి. గ్రామంలో మరోవర్గంతో భూ వివాదాల నేపథ్యంలో న్యాయస్థానం ఇంజంక్షన్ ఆర్డర్ ఇచ్చింది. న్యాయస్థానం ఉత్తర్వులు లెక్క చేయకుండా కొద్దిరోజుల కిందట ఇష్టారాజ్యంగా రిజిస్ట్రేషన్ చేశారు. ఈ వ్యవహారంలో శాఖ అధికారులు, సిబ్బంది భారీగా ముడుపులు తీసుకున్నట్లు తెలుస్తోంది. ✸ తిరువూరు మండలం గానుగపాడులో ఓ వ్యక్తికి 75 సెంట్ల భూమి ఉంది. దాన్ని 2016లో సొసైటీలో పెట్టి రుణం తీసుకున్నారు. రుణం చెల్లించకుండానే చనిపోయారు. ఇప్పటికీ పొలం మార్ట్‌గేజ్‌లో ఉండగానే వారసులకు తెలియకుండానే వేరొకరు కొన్నట్లు రిజిస్ట్రేషన్ చేసేశారు.

ఇష్టారాజ్యంగా...

✸ ఉమ్మడి జిల్లాలో చాలా కార్యాలయాల్లో మధ్యవర్తులు, అధికారులు, సిబ్బంది కుమ్మక్కయి కథ నడిపిస్తున్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా.. దస్త్రం కదలటం లేదు. నేరుగా వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవటం దాదాపు అసాధ్యమే. ఒకవేళ వెళ్లినా కాళ్లరిగేలా తిరగటమే తప్ప పని చేయటంలేదు.

✸ సాధారణ రిజిస్ట్రేషన్లకు కమీషన్లు తీసుకోవటం సర్వసాధారణం కాగా.. కోర్టు ఉత్తర్వులున్న భూములు, రుణాలు తీసుకుని మార్ట్‌గేజ్‌లో ఉన్నవి, పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చిన వారు చనిపోయిన భూములైనా.. మామూళ్లు ఇస్తే చాలు అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేసేస్తున్నారు. ఒక్కో రిజిస్ట్రేషన్‌కు రూ.లక్షల్లో బాదేస్తున్నారు.

ఇక ప్రజల చెంతకే పీజీఆర్ఎస్

పట్టణాలు/పంచాయతీల్లో రోజూ నిర్వహణ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని నగరం/పట్టణాలు/పంచాయతీల్లోని స్వర్ణ వార్డు/స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో రోజూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమాలు నిర్వహించి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించనున్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యాలయాల పని రోజుల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 వరకు వినతి పత్రాలు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. పీజీఆర్ఎస్ రిజిస్టర్‌ను నిర్వహిస్తూ పంచాయతీ కార్యదర్శులు, వార్డు పరిపాలనా కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, వార్డు డేటా ప్రాసెసింగ్ కార్యదర్శులు అర్జీలు స్వీకరించి, నమోదు చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ✪ వ్యవసాయ సహాయకులు, సర్వే, రెవెన్యూ, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు తదితరులు అందుబాటులో ఉంటారని తెలిపారు. నిర్వహించే రోజులు, అర్జీల స్వీకరణ వేళలు తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించినట్లు వివరించారు. క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్, అర్జీల నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

1.13లక్షల వెదురు విత్తన బంతుల తయారీ

యంగ్ ఇండియన్స్ అమరావతి చాప్టర్ నిర్వహణ | **ఆసియా బుక్‌లో చోటు**

ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ధ్రువపత్రాన్ని అందుకుంటున్న బాలకృష్ణ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: పీబీ సిద్ధార్థ కళాశాల మైదానంలో శనివారం 1,13,109 వెదురు విత్తన బంతులను విద్యార్థులు తయారు చేశారు. దీనికి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం లభించింది. యంగ్ ఇండియన్స్ అమరావతి చాప్టర్ ఆధ్వర్యంలో ఈ పర్యావరణ హిత కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. యంగ్ ఇండియన్స్ అమరావతి చాప్టర్ ఛైర్మన్ బాలకృష్ణ చిట్టినేని, కో ఛైర్మన్ రామ్ నాగార్జున కొండ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం వల్ల వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, పెరిగిపోయిన కాలుష్య ప్రభావాన్ని తగ్గించడానికి.. చెట్లు నాటడం ఒక్కటే ఏకైక పరిష్కారం అనే నినాదంతో ఈ మహత్తర కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రికార్డు స్థాయిలో విత్తన బంతులను తయారుచేయడంతో.. ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు లభించింది. ఆ సంస్థ అధికార ప్రతినిధి సగయరాజ్ హాజరై.. ధ్రువపత్రాన్ని అందజేశారు. రెండు వేలమందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ విత్తన బంతులను అటవీ ప్రాంతాల్లో చల్లేందుకు ఇస్తామని నిర్వాహకులు తెలిపారు.

WANTED
1. PALM OIL PRODUCTION MANAGER: With 5 Years Experience able to manage Production Activities to work in Ghana, West Africa
2. PALM PLANTATION SUPERVISORS: Having Experience in Growing Palm Plantation to work in Ghana, West Africa.
Contact:9494959595
Email: rvripl@gmail.com
Address:
2-1-59, Opp:Subhadra Arcade Complex, 4th floor, Bhanugudi Junction, Kakinada-533004

WANTED FOR MODEL DAIRY
CASHIER : Well Experienced
Qualification : Any Degree, Candidates With Good Accounting & Tally skills and 10 to 15 Years of relevant experience.
Interested candidates may contact immediately.
MODEL DAIRY PVT. LTD.
Airport Road, Nidamanuru, Vijayawada.
Cell : 98485 47775
email : modeldairy111@yahoo.com

కథ కంచికి.. కంత్రీలు ఇంటికి

- పన్నులు చెల్లించని సరకుకి అండదండలు
- అక్రమార్కుల నుంచి యథేచ్ఛగా వసూళ్లు
- పన్నుల శాఖ ఖజానాకు భారీగా గండి

రాష్ట్ర పన్నుల శాఖ ఖజానాకు భారీగా గండి కొట్టిన కేసులో మూడేళ్ల తర్వాత ముగ్గురు ఉద్యోగులను... సర్వీసు నుంచి పూర్తిగా డిస్మిస్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 2023లో విజయవాడ రాష్ట్ర పన్నుల శాఖ డివిజన్ 01 కార్యాలయ ఇంటెలిజెన్స్ యూనిట్‌లోని డిప్యూటీ కమిషనర్ కె.సంధ్య, జీఎస్‌టీవో బి.మెహర్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ కె.వి.చలపతి.. అక్రమార్కులతో కలిసి ప్రభుత్వానికి రావాల్సిన డబ్బులను భారీగా వెనకేశారు.

ఈ కుంభకోణం వెలుగులోకి రావడంతో అప్పటి డివిజన్ 01 ఇంటెలిజెన్స్ విభాగం డిప్యూటీ కమిషనర్ జహీర్ ఫిర్యాదు మేరకు.. పటమట ఠాణాలో కేసు నమోదవగా నెలలపాటు విచారణ సాగింది. నిందితుల ఇళ్లలో సోదాల్లో కీలక దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు.

✪ విజయవాడ డివిజన్-01లో జీఎస్టీ లైసెన్సులు పొందిన డీలర్లు, వ్యాపారులతో కుమ్మక్కై అధికారాన్ని దుర్వినియోగం చేయడం, ఏపీ జీఎస్టీ యాక్ట్ 2017 ప్రకారం నిర్వహించాల్సిన రికార్డులను మార్చేయడం, తప్పుడు రికార్డులు సృష్టించడం, పన్నులు చెల్లించాల్సిన కీలక దస్త్రాలను మాయం ఆరోపణలతో వీరిపై కేసు నమోదైంది.

రూ.10 కోట్ల వరకూ కొల్లగొట్టినట్టు..

✪ కేసు విచారణ, సోదాలు రెండు నెలలుపైగా సాగాయి. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు కూడా తరలించారు. రూ.100 కోట్లకు పైగా అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. సీఐడీ, ఏసీబీ, పటమట పోలీసుల ఆధ్వర్యంలో విచారణ కొనసాగింది. చివరికి వీరు కొల్లగొట్టింది... రూ.10 కోట్లు ఉంటుందని లెక్కలు తేల్చారు.

జీఎస్టీ చట్టాన్ని అడ్డం పెట్టుకుని...

✪ నకిలీ పత్రాలతో జీఎస్టీ లైసెన్స్‌లు ఇవ్వడం, వేరే నగరాల్లో కొని తీసుకొచ్చిన పన్నులు చెల్లించని సరకును.. ఇక్కడ ఎవరూ పట్టుకోకుండా గోదాములకు తరలించేలా సహకరించడం, మాట వినని డీలర్లు, వ్యాపారులను బెదిరించడం వంటి అక్రమాలు విచారణలో బయటపడ్డాయి.

మాయమైన దస్త్రాలు దొరికాయ్...

నిందితుల ఇళ్లలో నిర్వహించిన సోదాల్లో భారీగా నగదు, బంగారం, వెండి ఆభరణాలు, ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం నుంచి కనిపించకుండా పోయిన అనేక దస్త్రాలు సైతం వీరి దగ్గర దొరికాయి.

పది మందిపై ఆరోపణలు...

అక్రమాల్లో.. డివిజన్-01 ఇంటెలిజెన్స్ విభాగంలో 10 మంది హస్తం ఉన్నట్లు అప్పట్లో గుర్తించారు. తర్వాత వీరిలో నలుగురికి క్లీన్‌చిట్, ఇద్దరికి ఇంక్రిమెంట్ల కోత, ఒకరికి పెన్షన్ కత్తిరించారు. తాజాగా ముగ్గురిని డిస్మిస్ చేస్తూ ప్రభుత్వం ఆదేశించింది. ✪ ప్రస్తుతం డిస్మిస్‌కు గురైన సంధ్య రాష్ట్ర కార్యాలయంలో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్‌గా, మెహర్‌కుమార్ డివిజన్ 03లో జీఎస్‌టీవోగా, కె.వి.చలపతి విజయవాడ సామరంగాచౌక్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.

– ఈనాడు, అమరావతి

A Project by
LOTUS N DEVELOPERS
LOTUS GRAND
లోటస్‌లో ఇల్లు చిరునవ్వుల హరివిల్లు
3BHK
LUXURIOUS APARTMENT
1700 S.Ft
READY TO OCCUPY
AP RERA APPROVED
FOR MORE INFORMATION CONTACT US 93978 45671
Beside Andhra Prabha Colony Road, Near Vishal Mega Mart, Nandamuri Nagar, Vijayawada -15
LOCATION SCANNER

బాధ్యత మరిచి.. బరితెగించి..

- మద్యం మత్తులో కొందరు టీటీఈల విధులు
- రైల్లో ప్రయాణికులతో అసభ్య ప్రవర్తన

ఎంతో మంది రైల్వే టీటీఈలు నిబద్ధతతో పని చేస్తూ రైల్వే శాఖకు మంచి పేరు తీసుకొస్తుంటే మరికొందరు టీఈఈల తీరు రైల్వే శాఖకు మచ్చ తెస్తుంది. టీటీఈలు రైలు ప్రయాణంలో ఎంతో బాధ్యతగా, అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ప్రయాణికులు రైలు ఎక్కిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు వారి భద్రతతో పాటు వారికి పూర్తి సహాయ, సహకారాలు అందించాల్సిన బాధ్యత టీటీఈలదే. డ్యూటీలో ఉండగా మద్యం తాగి విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు రైల్వే శాఖ రైలు ఎక్కే ప్రతి టీటీఈలను పరీక్షలు చేసేవారు. ప్రస్తుతం అలా జరగకపోవడంతో ఇష్టారాజ్యంగా మారింది. ఇటీవల విజయవాడ డివిజన్‌కు చెందిన ఓ టీటీఈపై ప్రయాణికురాలు తనకు జరిగిన సంఘటనను నేరుగా రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు టీటీఈలపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది.

☛ నెల రోజుల కిందట టీటీఈ నర్సాపూర్ రైల్లో విధులు నిర్వహించాల్సి ఉన్నా అసలు రైలే ఎక్కలేదు. ప్రయాణికులు ఈ విషయాన్ని విజయవాడలోని కమర్షియల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే విచారణ చేపట్టారు. ఆర్పీఎఫ్ దీనిపై విచారణ చేపట్టింది. రైలు ఎక్కకుండా మద్యం సేవించి ప్లాట్‌ఫామ్‌పై ఉన్నట్లు తేలింది. బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్ష చేయగా అధిక మొత్తంలో మద్యం తాగినట్లు బయటపడింది.

☛ మూడు నెలల కిందట మరో టీటీఈ విధుల్లో భాగంగా భీమవరం నుంచి విజయవాడకు వచ్చే ఎక్స్‌ప్రెస్ రైల్లో పూటుగా మద్యం తాగి మత్తులో బట్టలు కూడా లేకుండా ఏసీ బెర్తులో పడుకున్నారు. ప్రయాణికులు అతని కోసం వాకబు చేయగా ఎక్కడా కనబడలేదు. చివరికి రైలు విజయవాడ వచ్చినా లేవకపోవడంతో ఇక్కడి నుంచి విధులు చేపట్టే టీటీఈలు నిద్ర లేపాల్సి వచ్చింది. ☛ విజయవాడకు చెందిన ఓ టీటీఈ మద్యం మత్తులో రాత్రి సమయంలో మహిళా ప్రయాణికులు నిద్రిస్తుంటే మీద చేతులు వేస్తూ వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయాన్ని సదరు మహిళ సామాజిక మాధ్యమం ద్వారా రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. – ఈనాడు,అమరావతి

☛ టీటీఈలు మద్యం మత్తులో ఉండడం దొంగలకు అవకాశంగా మారుతోంది. జనరల్ టికెట్ తీసుకొని టీటీఈకి రిజర్వేషన్ బెర్తుకు డబ్బులు ఇచ్చి ప్రయాణిస్తున్నారు. మార్గం మధ్యలో చోరీలు చేసి ఏదో ఒక స్టేషన్‌లో దిగిపోతున్నారు. ఇలా జనరల్ టికెట్ తీసుకొని రైలు ఎక్కితే దొంగలను పట్టుకోవడం పోలీసులకు కూడా సాధ్యపడదు.

139

☛ ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రయాణికులు రైల్వే హెల్ప్‌లైన్ నంబరు 139లో ఫిర్యాదు చేయవచ్చు. ఫొటో, వీడియోలు కూడా తీసి ఎక్స్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లవచ్చు.

☛ రైల్వే చట్టం 1989లోని సెక్షన్ 145 ప్రకారం రైలు ప్రయాణంలో మద్యం సేవించడం లేదా అసభ్యకరంగా ప్రవర్తించడం చట్టవిరుద్ధం. నేరం రుజువు అయితే 6నెలల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

MRB PRUTHVI TOYOTA
TOYOTA
Build Your Career With Us
Locations: Vijayawada | Eluru
➤ SALES EXECUTIVES ➤ SERVICE ADVISOR
➤ ACCESSORIES INCHARGE ➤ SALES MANAGER
Contact us to schedule your interview
8712424389 | 8712628425
Send Your Resume: hr_vj04a@pruthvitoyota.com

ఆదర్శమూర్తికి అశ్రునివాళి
జననం 25-05-1945
మరణం 19-08-2026

కీ.శే. శ్రీ మరీదు వెంకట నాంచారరావు (స్వామి) గారు
(ఆంధ్రా టైప్ ఇనిస్టిట్యూట్ అధినేత స్వామి గారు)
తరతరాలకు తరగని మంచితనం, మధురిమలను పంచి ఇచ్చిన మానవతామూర్తి, కుటుంబ ఉన్నతితోపాటు సమాజ అభివృద్ధికై నిరంతరం కృషి చేసిన మీరు మా నుండి దూరమవడం మాకు తీరని లోటు. మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ఆ మహాదేవుని ప్రార్థిస్తూ.. - కుటుంబ సభ్యులు
పెద్దకర్మ: ది. 31-08-2026 సోమవారం విజయవాడ పటమట ఆటోనగర్ బస్ టెర్మినల్ ఎదురుగా సాయిబాబా కళ్యాణ మండపం నందు జరుపబడును. ✆ 91601 76740

(c) eenadu

దివ్యాంగుల ఉపాధికి ప్రభుత్వం భరోసా

దివ్యాంగురాలికి మూడు చక్రాల వాహనాన్ని అందిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలోని కలెక్టరేట్‌లో 58 మంది దివ్యాంగులకు రూ.66.70 లక్షల విలువైన మూడు చక్రాల మోటార్ వాహనాలను శనివారం ఉచితంగా అందజేశారు. కార్యక్రమాన్ని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంస్థ ఛైర్మన్ జి.నారాయణస్వామి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. సీఎం చిత్రంతో పాటు, థ్యాంక్యూ సీఎం సార్ నినాదంతో కూడిన మూడు చక్రాల వాహనాలను లబ్ధిదారులకు అందజేశారు. ఛైర్మన్ నారాయణస్వామి, కలెక్టర్ జి.లక్ష్మీశలు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ఇతరులపై ఆధారపడకుండా తమ పనులు తామే చేసుకునేలా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వాహనాలు ఎంతో దోహదపడతాయన్నారు. నారాయణస్వామి, కలెక్టర్, జేసీ ఎస్.ఇలక్కియా ఈ వాహనాలను దివ్యాంగులకు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 113 దరఖాస్తులు అందగా.. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేసినట్టు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుడు వాడ్రేవు కామరాజు తదితరులు పాల్గొన్నారు.

విజయ పాల సేకరణ ధర లీటరు రూ.88కి పెంపు

- పాలకమండలి నిర్ణయం
- సెప్టెంబరు 1 నుంచి అమలు
- సుమారు లక్షన్నర మంది రైతులకు ప్రయోజనం

చిట్టినగర్, న్యూస్‌టుడే: పాల సేకరణ ధర లీటరు రూ.88కు పెంచడంతో సుమారు లక్షన్నర మంది పాడి రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. చిట్టినగర్ సమీపంలోని విజయ డెయిరీ ప్రాంగణంలో పాలకమండలి సభ్యుల సమావేశం శనివారం నిర్వహించారు. పాల సేకరణ ధర పెంపుపై చర్చించారు. ప్రస్తుతం గేదె పాల సేకరణ ధర 10 శాతం వెన్న ఉన్న లీటరు పాలకు రూ.85 ఇస్తుండగా, అదనంగా రూ.3 పెంచడం వల్ల రూ.88కి చేరింది. ఆవు పాల ధర లీటరు రూ.25 ఉండగా, ఇప్పుడు రూ.4 పెంచడంతో లీటరు పాల సేకరణ ధర రూ.29కి చేరింది. పెంచిన ధరలు సెప్టెంబరు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తున్నాయి. పశుపోషణపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ఇదొక తీపి కబురు.

నారీమణుల సాధికారతే లక్ష్యం

మాట్లాడుతున్న ఛైర్మన్ ఎల్లారావు, వేదికపై అరుణ్‌కుమార్, రాంకీ

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పేద, మధ్యతరగతి వర్గాల ఆర్థిక పరిపుష్టితోపాటు మహిళా సాధికారతే లక్ష్యంగా పీపుల్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ పనిచేస్తుందని సంస్థ ఛైర్మన్ ఎ.ఎల్లారావు అన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పీపుల్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ 13వ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారావు మాట్లాడుతూ విజయవాడ సీతారామపురంలో 12 ఏళ్ల క్రితం స్థాపించిన ఈ సొసైటీ అనతి కాలంలోనే అనూహ్య అభివృద్ధి చెందిందన్నారు. స్వయం సహాయక సంఘాలకు ప్రాధాన్యం ఇస్తూ 19వేల మంది మహిళలకు ఆర్థిక తోడ్పాటు ఇచ్చిందన్నారు. 79వేల మంది సభ్యులతో కొనసాగుతున్న ఈ సొసైటీలో రూ.5కోట్ల షేర్ క్యాపిటల్, రూ. 227కోట్ల డిపాజిట్లు ఉన్నాయన్నారు. రూ.150కోట్ల మేర తమ సంస్థ రుణాలను మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 28 శాఖలతో సేవలు అందిస్తున్నామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.357కోట్ల టర్నోవరు సాధించేందుకు సహకరించిన సభ్యులు, డిపాజిట్‌దారుల అంకిత భావాన్ని ప్రశంసించారు. సంస్థ పూర్వ ఛైర్మన్ చుక్కపల్లి అరుణ్‌కుమార్, కోశాధికారి జోత్స్న, సీఈవో రాంకీ తదితరులు పాల్గొన్నారు.

వాంబే కాలనీలో ఘాతుకం

మహిళపై సామూహిక అత్యాచారం

పాయకాపురం, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఇంటికి వచ్చిన మహిళపై ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడిన ఘటన ఎన్టీఆర్ జిల్లా విజయవాడ వాంబే కాలనీలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజమహేంద్రవరం సమీపంలో ఓ ప్రాంతానికి చెందిన మహిళ(35)కు భర్త, ఒక కుమారుడు ఉన్నారు. గత నాలుగేళ్లుగా ఆమె విజయవాడ వాంబే కాలనీలోని సీబ్లాక్ సమీపంలో ఓ గది అద్దెకు తీసుకుని నివాసం ఉంటోంది. ప్రస్తుతం హిజ్రాలతో భిక్షాటన చేస్తూ నివసిస్తోంది. శనివారం రాత్రి తన స్నేహితురాలైన ఓ హిజ్రా జన్మదిన వేడుకల నిమిత్తం వాంబే కాలనీలోని సీబ్లాక్‌కు వెళ్లింది. అక్కడ అందరూ కలిసి మద్యం తాగారు. అనంతరం బాధితురాలు మద్యం మత్తులో హిజ్రా ఇంటి వద్ద పడిపోవడంతో బాధితురాలి మిత్రుడైన సాయి అనే వ్యక్తి ఆమెను ఆమె ఇంట్లోకి తీసుకువెళ్లి పడుకోబెట్టి వెళ్లిపోయాడు. రాత్రి ఒంటి గంట సమయంలో లింగాలపల్లి సాయికుమార్, షేక్.రహ్మతుల్లాలు వచ్చి తలుపు కొట్టారు. తలుపు తీసిన తరువాత బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించి గడియ పెట్టారు. అనంతరం ఆమెను మంచం పైకి నెట్టేసి ఒకరి తరువాత మరొకరు అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆమెను విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా నున్న సీఐ అహ్మద్ అలీ విలేకర్లతో మాట్లాడుతూ నిందితులు ఇద్దర్నీ గాలించే పనిలో ఉన్నామని, ఇద్దరు మాత్రమే అత్యాచారం చేసినట్టు తమకు ఫిర్యాదు అందిందన్నారు. లోతుగా దర్యాప్తు చేస్తున్నట్టు వివరించారు.

బిహార్‌వాసి హత్య కేసులో నిందితుల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న వైరా ఏసీపీ, మధిర సీఐ, ఎస్సై

మధిర పట్టణం, న్యూస్‌టుడే : మధిరలో జరిగిన బిహార్ వాసి హత్య కేసును స్థానిక పోలీసులు ఛేదించారు. ఈ నెల 11న మధిర-వైరా రోడ్డు పక్కన పీవీఆర్ అండ్ ఎస్ ఫంక్షన్ హాలు సమీపంలోని బ్రిక్స్ కంపెనీ వద్ద బిహార్ రాష్ట్రం ముజఫర్‌పూర్ జిల్లా సదాత్‌పూర్ పైగంబర్‌పూర్ కొల్హువా ప్రాంతానికి చెందిన ఎండీ తాలీమ్ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ కేసులో నిందితులు, బ్రిక్స్ కంపెనీలో పని చేస్తున్న గంపలగూడెం మండలం కొమెర గ్రామానికి చెందిన గద్దల జమలయ్య, ఎర్రుపాలెం మండలం గుంటుపల్లి గోపారం గ్రామానికి చెందిన గంజి రాములమ్మ దంపతులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు.

*బిహార్‌కు చెందిన ఎండీ తాలీమ్ మద్యం మత్తులో బ్రిక్స్ కంపెనీ వద్దకొచ్చి రాములమ్మతో అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమె భర్త జమలయ్య కర్రతో కొట్టగా తలపై తీవ్ర గాయమై తాలీమ్ అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం వారు బ్రిక్స్ కంపెనీ యజమాని కాసర్ల వెంకటేశ్వరరావు, అతని బంధువు పేరయ్యకు హత్య విషయం చెప్పారు. కొట్టి చంపిన కర్రను దాచి ఏటైనా పారిపొమ్మని వారు సలహా ఇచ్చారు. ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను గుర్తించారు. దంపతులపై హత్యా నేరం నమోదు చేయడంతో పాటు సాక్ష్యాధారాలను తారుమారు చేయాలని సూచించినందుకు వెంకటేశ్వరరావు, పేరయ్యలనూ నిందితులుగా చేర్చారు. ప్రస్తుతం వారిద్దరూ పరారీలో ఉన్నారు. నిందితులు వినియోగించిన కర్ర, మృతుడి చరవాణి, దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన పట్టణ సీఐ రమేష్, ఎస్సై నవిత, సిబ్బందిని వైరా ఏసీపీ సారంగపాణి అభినందించారు.

అడ్వాన్స్‌డ్ డ్రోన్‌తో..
గంజాయి కట్టడిపై వినూత్న ప్రచారం

పీఎన్‌బీఎస్ సిటీ టెర్మినల్‌లో డ్రోన్‌తో చైతన్యం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే

**సాయంత్రం 6 గంటలు.. పండిట్ నెహ్రూ బస్టేషన్.. బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు ఒక్కసారిగా పోలీస్ సైరన్ విన్నారు.. ఏమైందా అని పోలీస్ వాహనం కోసం ఎదురు చూశారు. కనుచూపు మేరలో ఎక్కడా వాహనం కనిపించకపోవటంతో ఏంటా అని ఆశ్చర్యపోయారు. ఈ లోగా విజయవాడ ప్రజలకు ఎన్టీఆర్ పోలీసుల ముఖ్యవిజ్ఞప్తి అంటూ మైక్ ప్రకటన రావటంతో ఎక్కడా చుట్టూ చూశారు. తలెత్తి పైకి చూసేసరికి ఎల్ఈడీ లైట్లతో ధగధగలాడుతూ మైక్ ప్రచారం చేస్తున్న డ్రోన్‌ను చూసి ఆశ్చర్యపోయారు.

ఈగల్ ఛాలెంజ్‌పై.. : గంజాయి తాగే వారిని పట్టిస్తే రూ.1500, అమ్మే వారిని పట్టిస్తే రూ.5 వేలు నగదు బహుమతిగా ఇస్తామని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర బాబు ఇటీవల ప్రకటించారు. 'ఈగల్ ఛాలెంజ్'పై ఇప్పటికే విస్తృత ప్రచారం చేపట్టిన పోలీసులు తాజాగా మైక్ ఉన్న డ్రోన్‌తో ప్రచారం చేయటం ఒకింత ఆశ్చర్యం కలిగించింది. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ తరహా ప్రచారం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీకారం చుట్టారు. అడ్వాన్స్‌డ్ మ్యాట్రిక్ 4టి డ్రోన్‌ను పోలీసులు ఈ ప్రచారంలో ఉపయోగించారు.

తొలి రోజు 10 ప్రాంతాల్లో.. : వినూత్న ప్రచారాన్ని తొలి రోజు 10 ప్రాంతాల్లో నిర్వహించారు. రాణిగారితోట, పండిట్ నెహ్రూ బస్టేషన్, ఎన్టీఆర్ కాంప్లెక్సు, లెనిన్ సెంటర్, 5వ రూట్, బీసెంట్ రోడ్డు, నక్కల రోడ్డు, పాత విజయా టాకీస్ కూడలి, అంబేడ్కర్ విగ్రహం తదితర ప్రాంతాల్లో నిర్వహించారు. గాలిలో వెళుతూ మైక్‌లో చెబుతుండంతో అంతా ఆశ్చర్యంగా చూశారు. గంజాయి సమాచారం తెలిసిన వారు 112 లేదా ఈగల్ టోల్ ఫ్రీ నంబరు 1972కు సమాచారం అందించాలంటూ ప్రచారం చేయటంతో అంతా ఆశ్చర్యంగా చూశారు. పండిట్ నెహ్రూ బస్టేషన్‌లో మహిళలైతే ఔనా నిజమా అంటూ ఆశ్చర్యపోవటం కనిపించింది.

న్యాయవాదుల సహకారంతోనే కక్షిదారులకు సత్వర న్యాయం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామినికి జ్ఞాపిక అందిస్తున్న బీబీఏ కార్యవర్గ సభ్యులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎంతో సహకారం అందిస్తున్నారని కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా ఆమె విజయవాడకు వచ్చేశారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో తాను విజయవాడలో న్యాయాధికారిగా పని చేసిన విషయాలను గుర్తు చేసుకున్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు సమన్వయంతో కలిసి పని చేస్తేనే కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందన్నారు. ఈ సందర్భంగా బీబీఏ అధ్యక్షుడు విష్ణుభొట్ల లక్ష్మీనారాయణ న్యాయస్థానాల సముదాయంలో ఉన్న కొన్ని సమస్యలను న్యాయమూర్తికి వివరించారు. అనంతరం బీబీఏ కార్యవర్గ సభ్యులు ఇస్సుంశెట్టి ఉషాజ్యోతి, వేములపల్లి పద్మజ, రామతేజ, ఎం.శ్రీకాంత్ తదితరులు న్యాయమూర్తికి జ్ఞాపిక అందించారు. చలసాని అజయ్ కుమార్, గంగాభవానీ, ఎం.జయకర్, కిరణ్ బాబు, వి.జయప్రకాశ్ పాల్గొన్నారు.

ఈవీఎంలకు పటిష్ఠ భద్రత

గొల్లపూడి, న్యూస్‌టుడే : ఈవీఎం, వీవీప్యాట్‌లు ఉన్న గోదాముకు పటిష్ఠమైన భద్రత కల్పిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. గొల్లపూడిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు గోదామును ఆయన శనివారం పరిశీలించారు. భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా గోదామును అధికారులు, రాజకీయ నాయకుల సమక్షంలో ప్రతి నెలా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. పోలీసు సిబ్బందితో పాటు సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం రికార్డులు పరిశీలించి సంతకం చేశారు. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహా, నాయకులు రామయ్య, గోవింద్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి దేవినేని ఉమాపై కేసు కొట్టివేత

కోర్టు వద్ద నాయకులతో ఉమామహేశ్వరరావు

మచిలీపట్నం కార్పొరేషన్, కొండపల్లి, న్యూస్‌టుడే: మాజీమంత్రి, తెదేపా సీనియర్ నాయకుడు దేవినేని ఉమామహేశ్వరరావు, మరికొందరిపై పెట్టిన కేసు కొట్టివేస్తూ ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తి దుర్గాపూర్ణిమ శనివారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. దేవినేని ఉమా మరో 17 మంది కలిసి కుట్రతో కార్లను అడ్డగించి, కులం పేరుతో దూషించి రాడ్లతో కొట్టి గాయపరచడమే కాకుండా పోలీసుల విధులకు ఆటంకంగా కలిగించారని 2021 జులై 27న దాసరి సురేష్ ఇచ్చిన ఫిర్యాదుపై జి.కొండూరు పోలీసులు ఎస్సీ, ఎస్టీతో పాటు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా ప్రత్యేక ఏపీపీ బోగిరెడ్డి వెంకన్నబాబు ఏడుగురు సాక్షులను విచారించగా ప్రాసిక్యూషన్ కథనానికి వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చారు. నేరం నిరూపణ కానందున కేసు కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు.

న్యాయం గెలిచింది..: కొండపల్లి అటవీప్రాంతంలో అక్రమమైనింగ్ జరుగుతుందని తెలిసి అడ్డుకోవడానికి వెళ్తే తమపై దాడిచేసిందే కాక అక్రమ కేసు పెట్టారని దేవినేని ఉమా అన్నారు. పలువురు నాయకులతో కోర్టుకు వచ్చిన ఆయన మాట్లాడుతూ.. హత్యాయత్నం, కుల దూషణ, ప్రభుత్వ నిషేధ ఉత్తర్వుల ఉల్లంఘన, దాడి, అక్రమ నిర్బంధం ఇలా అక్రమంగా 14 సెక్షన్‌లపై కేసులు పెట్టారన్నారు. తనతోపాటు మిగిలిన వారందరూ ఎన్ని పనులు ఉన్నా ఆరేళ్లుగా మచిలీపట్నంలోని కోర్టుకు వాయిదాలకు తిరుగుతూనే ఉన్నామని, చివరికి న్యాయమే గెలిచిందన్నారు. తనపై 90 కేసులు పెట్టారని, తమ నాయకుల్లో కొందరిపై 5 నుంచి 20 కేసులు ఉన్నాయన్నారు. ఎప్పటికైనా సత్యం, న్యాయం, ధర్మమే గెలుస్తాయన్నారు.

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిర్వహణ ముఖ్యం

మాట్లాడుతున్న లంకా దినకర్, పక్కన రమేష్ శ్రీకొండ తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిర్వహణ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వికసిత్ భారత్, 20 సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంకా దినకర్ అన్నారు. నగరంలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్(స్పా)లో పట్టణ, గ్రామీణ ఆంధ్రప్రదేశ్ కోసం సుస్థిర నీటి నిర్వహణ, వలయాకార, వాతావరణ మార్పులను తట్టుకోగల నీటి ఆర్థిక వ్యవస్థ దిశగా' అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు శనివారం నిర్వహించారు. సదస్సులో ప్రధానంగా నీటి భద్రత కోసం డిజిటల్ ట్విన్స్, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, ప్రాంతీయ నీటి వ్యవస్థల పాలన, వర్షపు నీటి సేకరణ, పట్టణ నీటి సరఫరా వ్యవస్థలపై అతిథులు మాట్లాడారు. రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి(అప్‌కాస్ట్) ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆచార్య శరత్ కుమార్ గౌరవ అతిథిగా విచ్చేయగా, కళాశాల డైరెక్టర్ రమేష్ శ్రీకొండ కీలకోపన్యాసం చేశారు. నీటి భద్రతపై మిధున్ ఆనంద్, పట్టణ నీటి పద్ధతులపై అర్బన్ పాల్ సింగ్, మురుగు నీటి పునర్వినియోగాన్ని విస్తరించడంపై జితేంద్రపాల్, ప్రాంతీయ నీటి భద్రత కోసం ప్రణాళిక అంశంపై రాజీవ్.ఆర్ మాట్లాడారు. సదస్సులో ప్రభుత్వం, విద్యా సంస్థలు, ఆర్థిక సంస్థలు, సాంకేతిక సంస్థలు, వృత్తి నిపుణులు పాల్గొన్నారు.

ఎస్సీల సమస్యలపై పోరాటం

మాట్లాడుతున్న లోకనాథం, వేదికపై మాల్యాద్రి, సుబ్బరావమ్మ, ప్రభాకరరెడ్డి తదితరులు

రాఘవయ్యపార్క్ కూడలి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఎస్సీలపై కొనసాగుతున్న కులవివక్ష, అంటరానితనం, భూముల ఆక్రమణలు, శ్మశాన వాటికలు తదితర సమస్యల పరిష్కారానికి ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. కేవీపీఎస్, వ్యయసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎంబీ విజ్ఞాన కేంద్రంలో సామాజిక శంఖారావంపై శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎస్సీలకు కేటాయించిన శ్మశాన భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని జీవో నంబరు 1235 ప్రకారం ప్రతి దళితవాడకు శ్మశానవాటిక ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా సాగు చేస్తున్న భూములకు సంబంధించి అర్హులకు పట్టాలు అందించడంతో పాటు అసైన్డ్ భూముల్లో ఆక్రమణలను తొలగించి బాధితులకు తిరిగి అప్పగించాలన్నారు. సామాజిక శంఖారావం అధ్యయన యాత్రల్లో గుర్తించిన ప్రతి సమస్యపై జిల్లా స్థాయిలో శాఖల వారీగా ప్రత్యేక సమీక్ష నిర్వహించి అమలు ప్రణాళికతో సమస్యలను పరిష్కరించాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ చివరి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, అక్టోబర్‌లో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.లోకనాథం అధ్యక్షత వహించిన కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.మాల్యాద్రి తీర్మానం ప్రవేశపెట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి బి.శ్రీనివాస్, కె.ప్రభాకరరెడ్డి, రమేష్ పట్నాయక్, పటేల్, కె.సుబ్బరావమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి చొరవ

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం నిమిత్తం సెప్టెంబరు 12న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌పై సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం నగరానికి చెందిన పోలీసు అధికారులతో మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ సమావేశమైంది. 12న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగ్గ కేసులను పరిష్కరించేందుకు పోలీస్ అధికారులు చొరవ చూపాలని కోరారు. ఇరువర్గాలతో మాట్లాడి కేసులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

బీమా కంపెనీల అధికారులు, ప్రతినిధులతో సమావేశం రేపు .. జాతీయ లోక్ అదాలత్‌లో రోడ్డు ప్రమాద బీమా కేసులు ఎక్కువగా పరిష్కరించే వీలుంది. ఈ క్రమంలో బీమా కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి కేసులను పరిష్కరించేందుకు 31న మధ్యాహ్నం 2.30 గంటలకు రెండో అదనపు జిల్లా జడ్జి కోర్టు హాలులో బీమా కంపెనీల ప్రతినిధులతో మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు సమావేశమవుతారు. ఇందులో కేసులు రాజీ చేసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచిస్తారు. తద్వారా వచ్చే నెల 12న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులను పరిష్కరించాలని అధికారులు నిర్ణయించారు.

ఈ శ్రావణ మాసంలో మీ ఈనాడు పెళ్లిపందిరితో... సంతోషకరమైన పెళ్లిళ్ళకు శ్రీకారం!
అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ అవివాహిత వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, నేడు, రేపు **అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ** అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదిక**గా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (30 ఆదివారం & 31 సోమవారం, ఆగస్టు 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

నోట్: ఈ శ్రావణమాసంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నమోదుతో ★ ఒక నెల ప్రొఫైల్ హైలైటర్ (మీ ప్రొఫైల్‌ను ఎక్కువ మంది చూసుకునే అవకాశం) ★ అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్ట్‌లు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

మరిన్ని వివరాలకు: **95501 28306** & **92475 20500** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

అమరావతి ఛాంపియన్ షిప్ పోటీల్లో సత్తా

బాస్కెట్‌బాల్ అండర్-17 బాలుర విభాగంలో మొదటి స్థానం సాధించిన ఎన్టీఆర్ జట్టు

ఈనాడు, చిత్తూరు, న్యూస్‌టుడే, తిరుపతి క్రీడలు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమరావతి ఛాంపియన్ షిప్ పోటీలు అంగరంగ వైభవంగా ముగిశాయి. శనివారం కబడ్డీ, హాకీ, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్‌బాల్ క్రీడల ఫైనల్ పోటీలు నిర్వహించారు. విజేతలకు అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కొల్లు రవీంద్ర, శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్, తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు బహుమతులు అందజేశారు.

మచిలీపట్నం, శివమొగ్గ టౌన్ మధ్య ప్రత్యేక రైలు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం మచిలీపట్నం, శివమొగ్గ టౌన్ మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలు నంబరు 07217 ప్రత్యేక రైలు ఈ నెల 30వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3.55కి మచిలీపట్నంలో బయలుదేరి సోమవారం మధ్యాహ్నం 3గంటలకు శివమొగ్గ టౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు 07218 శివమొగ్గ టౌన్‌లో సెప్టెంబరు 2వ తేదీ సాయంత్రం 5.40కి బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 3.55కి మచిలీపట్నం చేరుతుంది. ఈ రైలు గుడివాడ, విజయవాడ, కృష్ణా కెనాల్, గుంటూరు, నరసరావుపేట, దొనకొండ, మార్కాపురం, కంభం, గిద్దలూరు, నంద్యాల, బేతంచర్ల, డోన్, గుత్తి, అనంతపురం, ధర్మవరం, సత్యసాయి ప్రశాంతి నిలయం, హిందూపురం, యలహంక, భద్రావతి స్టేషన్లలో ఆగుతుంది.

బ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండాలి

బలరామ్ దంపతులను సత్కరిస్తున్న నిర్వాహకులు

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే: రాజకీయాలకతీతంగా బ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు కొప్పరపు బలరామకృష్ణమూర్తి అన్నారు. బ్రాహ్మణ సేవా సంఘం, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం స్థానిక శృంగేరీ శారదా పీఠ శ్రవణ మందిరంలో వృద్ధ బ్రాహ్మణ దంపతులను సత్కరించారు. బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధర్మ మార్గంలో పయనిస్తూ తోటివారికి సహాయపడాలని కోరారు. అనంతరం 125 మంది మహిళలు లక్ష కుంకుమార్చన చేశారు. 125 మంది వృద్ధ బ్రాహ్మణ దంపతులను ఘనంగా సత్కరించారు. సంఘ నాయకులు తణుకు రామకృష్ణ, కొప్పరపు మారుతీ, పాండురంగ వరప్రసాద్, గొర్తి శ్రీనివాస్, వెంకటేశ్వరశర్మ, ప్రయాగ వరప్రసాద్, రమణ, యజ్ఞప్రసాద్, బాలసుందరి, విద్యావతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వర అవధాని శత జయంతి

వేదపారాయణం చేస్తున్న వేదపండితులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అడవిరావులపాడులో శనివారం శ్రీ రామలింగ వేంకటేశ్వర వేద విద్వత్ సభ వ్యవస్థాపకులు దివంగత దుర్భాకుల వెంకటేశ్వర అవధాని శత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని చెన్నమల్లికార్జునస్వామి దేవాలయంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన 70 మంది వేదపండితులు వేదపారాయణం చేశారు. ఈసందర్భంగా వేదపండితులు చింతపల్లి ఆంజనేయ ఘనాపాటి, లక్ష్మీనారాయణ ఘనాపాటి, విష్ణుభట్ల ఆంజనేయ చైనులు, గుళ్లపల్లి శివాంజనేయ ఘనాపాటి, దెందుకూరి సోమయాజులు, గొల్లపల్లి సీతారామ ఘనాపాటి, పల్లి రవి ఘనాపాటి, తిరుపతి ఎస్వీ వైదిక్ యూనివర్శిటీ డైరెక్టర్ అంబటిపూడి వెంకటరాధేశ్యామ్, కీసరగుట్ట వేద పండితులు మూర్తి సత్యనారాయణ అవధాని ప్రసంగించారు. 200 ఆలయాలను ప్రతిష్ఠలు చేసి వేద విద్యకు ప్రాచుర్యం కల్పించిన అవధాని సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దుర్భాకుల గురునాథ ఘనాపాటి, దుర్భాకుల సాంబమూర్తి అవధాని, సుబ్రహ్మణ్యకామేశ్వర ఘనాపాటి, కుమార అవధాని, రఘునాథ్ ఘనాపాటి తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

రాఘవయ్యపార్క్ కూడలి, న్యూస్‌టుడే: కౌలు రైతులే అధికంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లుగా విశ్రాంత ప్రొఫెసర్ డి.నరసింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విప్లవ కమ్యూనిస్ట్ యోధుడు తరిమెల నాగిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో శనివారం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తరిమెల నాగిరెడ్డి రాజకీయ దృక్పథం-నేటి భారత వ్యవసాయ సంక్షోభం అనే అంశంపై ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సర్వే లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 45 శాతం కౌలు రైతులు అధికంగా ఉన్నారని, ఆత్మహత్యల్లో వారి సంఖ్య అధికంగా ఉన్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ఎటువంటి సహాయం అందించకపోగా కనీసం గుర్తింపు కార్డులకు కూడా వారు నోచుకోకపోవడం బాధాకరమన్నారు. పీడీఎస్‌వో రాష్ట్ర నాయకుడు నాయకుడు సురేష్ మాట్లాడుతూ నాగిరెడ్డి ఆలోచనలు ఇప్పటికీ ఆచరణీయంగా చెప్పారు. భాగంగా ధరిత్రీ క్రియేషన్స్ నిర్మించిన 'మ్యాన్ ఆఫ్ ది ఎర్త్' డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ట్రస్ట్ ఛైర్మన్ సింహాద్రి ఝాన్సీ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి వీవీఎన్ బసవరావు తదితరులు పాల్గొన్నారు.

91.9FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హ్యాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

నీళ్లు లేని సమయంలో జలహారతి ఎందుకు?

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

గాంధీనగర్, న్యూస్‌టుడే: శ్రీశైలం జలాశయంలో నీటి లభ్యత పరిమితంగా ఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం కోసం జలహారతి నిర్వహించడం సరికాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య విమర్శించారు. శనివారం దాసరి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా నది యాజమాన్య బోర్డు నీటి లభ్యత ఇరు రాష్ట్రాల అవసరాల నేపథ్యంలో తాగునీటికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పిన నేపథ్యంలో కేవలం 10.70 టీఎంసీల నీటిని నల్లమలసాగర్‌కు తరలించి జలహారతి చేయడం ద్వారా మొత్తం వెలిగొండ ప్రాజెక్టు పూర్తయినట్లు ప్రచారం చేయడం ప్రజలను తప్పుదారి పట్టించడమేనని చెప్పారు. ప్రాజెక్టు పూర్తయిందని చెప్పడానికి టన్నెల్లో నీరు ప్రవహించడం, రిజర్వాయర్‌లో నీరు నిల్వ కావడం, జలహారతి నిర్వహించడం ప్రమాణాలు కాదని చివరి ఆయకట్టు రైతు పొలానికి నీరు చేరినప్పుడే ప్రాజెక్టు లక్ష్యం నెరవేరుతుందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు వద్ద పూల సుబ్బయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు సీపీఐ చేపట్టిన దశాబ్దాల పోరాట ఫలితమని దీన్ని రాజకీయ క్రెడిట్ కోసం ఉపయోగించవద్దని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు అక్కినేని వనజ, పి.దుర్గాభవానీ, రావులపల్లి రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 257.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

బౌలర్ల మాయాజాలం

సెంట్రల్ జోన్ అండర్-23 క్రికెట్ టోర్నీ

కె.నాని సాయి ప్రకాష్ పార్థసారధి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: మూలపాడు ఏసీఏ క్రికెట్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-23 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీ(మల్టీ డే)లో భాగంగా రెండో రోజైన శనివారం బౌలర్ల మాయాజాలం ఫలించింది. సీపీ మైదానంలో గుంటూరు, పశ్చిమ గోదావరి జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో శనివారం 32 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో బరిలోకి దిగిన పశ్చిమ గోదావరి జట్టు 47.4 ఓవర్లలో 209 పరుగులకు ఆలౌటైంది. ఒ.రణదీప్ 53 పరుగులతో రాణించగా.. ప్రత్యర్థి బౌలర్లు పి.శరత్ చంద్ర (4/23), పి.సిద్ధు కార్తిక్‌రెడ్డి (4/65)మెరిశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు జట్టు ఆట నిలిపే సమయానికి 48 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 177 పరుగులతో క్రీజ్‌లో కొనసాగుతోంది. జి.దేవ్ ప్రమోద్ 67, కె.ఎల్.శ్రీనివాస్ 63 పరుగులతో రాణించారు. డీవీఆర్ మైదానంలో కృష్ణా, ప్రకాశం జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో 97 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో శనివారం బ్యాటింగ్‌ను కొనసాగించిన ప్రకాశం జట్టు 68.4 ఓవర్లలో 220 పరుగులకు ఆలౌటైంది. పి.దుర్గాబాలాజీ 82, ఎన్.అఖిల్ 38 పరుగులతో రాణించగా.. ప్రత్యర్థి బౌలర్లు కె.నాని (5/41), టి.సాయి ప్రకాష్ (4/69) మెరిశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జట్టు ఆట నిలిపే సమయానికి 40 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 150 పరుగులతో కొనసాగుతోంది. కేఎస్ఎన్ నిశ్చయ్ 35 పరుగులు చేయగా.. ప్రత్యర్థి బౌలర్లు జి.జి.పార్థసారథి (4/44), పి.దుర్గా బాలాజీ (3/40) మెరిశారు.

(c) eenadu

విజయవాడ తూర్పు

భక్తిశ్రద్ధలతో హోమాలు

విజయవాడ సిటీ: పున్నమ్మ తోటలోని తితిదే కల్యాణ మండపం ప్రాంగణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో గరుడాళ్వార్, బలిపీఠాల ప్రతిష్ఠ, సంప్రోక్షణ మహోత్సవాల్లో భాగంగా శనివారం అర్చకులు విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, వాస్తు పూజ, వాస్తు హోమం నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM
కరెస్పాండెంట్: 80085 74652

స్పందన: ❖ మాచవరం పాత ప్రతిభా నికేతన్ రోడ్డులో కొంత కాలంగా తాగునీటి పైప్ లీకేజీ అవుతోందని స్థానిక నివాసి రమేష్ బాబు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఈఈ రామారావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పైప్ వెల్డింగ్ చేయించారు. ❖ గుణదల విష్ణునగర్‌లో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానిక నివాసి రాజేశ్వరరావు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా కార్పొరేషన్ మలేరియా అధికారి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమల పొగ పెట్టించారు. ❖ 10వ డివిజన్ ఆర్టీసీ కాలనీ 10-43/43 విద్యుత్తు స్తంభానికున్న వీధి దీపం కొన్ని రోజులుగా వెలగడం లేదని స్థానిక నివాసి లక్ష్మీకాంతం మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. - **న్యూస్‌టుడే, కరెన్సీ నగర్**

ఆధారం చూపిస్తారా.. ఓటు కోల్పోతారా

న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

ప్రస్తుతం సర్ ప్రక్రియలో భాగంగా ముసాయిదా జాబితాలోని అభ్యంతరాలను ఓటర్ల నుంచి స్వీకరిస్తున్నారు. వీటితోపాటు గతంలో ఎన్యూమరేషన్ ఫారాలు ఓటర్లకు ఇచ్చారు. తిరిగి వాటిని స్వీకరించి డిజిటైజేషన్ చేశారు. నియోజకవర్గంలో ఓటరు జాబితాలో పేర్లు తప్పులు, మ్యాపింగ్ కాని 36,856 మందిని గుర్తించారు. అలాంటి వారిని అనామలీస్ జాబితాలో చేర్చి వారందరూ నిర్దేశించిన ధ్రువపత్రాలను జారీ చేయాలని నోటీసులు జారీ చేశారు. విచారణ గడువు సమీపించడంతో ప్రక్రియను వేగవంతం చేశారు. కానీ తాఖీదులు అందుకున్న వారిలో వేలాది మంది విచారణకు హాజరు కావడం లేదు. వచ్చే నెల 28 నాటికి సర్ ప్రకియ గడువు ముగియనుంది. నోటీసులు అందుకున్న వారు ఆ లోపు హాజరై తమ అర్హతను నిరూపించే ఆధారాలను అధికారులకు అందజేస్తేనే ఓటు హక్కు ఉంటుంది. లేకపోతే తొలగించే అవకాశం ఉంటుంది.

సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్డీవో వెన్నెల శ్రీను

10,082 మంది వివరణ ఇవ్వాల్సి ఉంది

2002 ఓటరు జాబితాలో మ్యాపింగ్ కాని వారు, పేర్లు తప్పులు ఉన్న వారు, అక్షర దోషాలు, తండ్రికి కుమారుడికి వయసులో 15 ఏళ్ల వత్యాసం ఉన్న వారు నియోజకవర్గంలో 36,856 మంది ఉన్నట్లు గుర్తించారు. వీరందరికీ గత నెల 31 నోటీసులు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించారు. ఈ నెల 29 నాటికి 26,054 మంది మాత్రమే విచారణకు హాజరయ్యారు. ఇంకా 10,082 మంది హాజరు కావాల్సి ఉంది. వీరందరి నుంచి వివరాలు సేకరించే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు.

అనర్హుల కింద చేర్చిన ఓటర్లందరికీ సిబ్బంది నోటీసులు జారీ చేశారు. వారందరూ పూర్తి ఆధారాలతో సమీపంలోని ఈఆర్వో, ఏఈఆర్వోలను సంప్రదించాలి. ఓటు హక్కు కోల్పోకుండా ఉండాలంటే అర్హతను నిరూపించుకోవాల్సిందే.. ఏ మాత్రం అశ్రద్ధ చేసినా ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉంది.

అశ్రద్ధ చేయొద్దు..

నోటీసులు అందుకున్న ఓటర్లు తప్పనిసరిగా వ్యక్తిగతంగా లేదా కుటుంబ సభ్యుల ద్వారా ఆధారాలు సమర్పిస్తేనే ఓటు హక్కు కొనసాగిస్తారు. లేదంటే ఓటు రద్దవుతుంది. అక్టోబరు 3న తుది జాబితా ప్రచురణ నేపథ్యంలో నోటీసులు తీసుకున్న కొంత మంది స్పందించారు. వారిచ్చిన ఆధారాలను బీఎల్వోలు, సూపర్‌వైజర్లు పరిశీలిస్తున్నారు. ఇంకా వివరాలు ఇవ్వని వారికి బీఎల్వోలు ఫోన్లు చేస్తున్నారు. గడువులోగా ఆధారాలు ఇవ్వాలని తెలియజేస్తున్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు సమాచారం అందించి ఆధారాలు తీసుకురావాలని చెబుతున్నారు.

మేజర్ ధ్యాన్‌చంద్ జీవితం స్మరణీయం

పతకాలు అందుకున్న క్రీడాకారులతో శ్యామ సుందరరావు, ఉపాధ్యాయులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మేజర్ ధ్యాన్‌చంద్ జీవితాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని హెచ్‌సీఎల్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ శృంగారపాటి శ్యామ సుందరరావు పేర్కొన్నారు. పటమటలోని కేబీసీ జడ్పీహెచ్ స్కూల్లో శనివారం జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధ్యాన్‌చంద్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ వారు శనివారం ప్రకటించిన 'స్కూల్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2026' తొలి జాబితాలో కేబీసీ జడ్పీహెచ్ స్కూల్ 621 పాయింట్లతో ఎన్టీఆర్ జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలవడం స్కూల్ క్రీడాకారుల, వ్యాయామోపాధ్యాయుల కృషికి నిదర్శనమని కొనియాడారు. పోటీల్లో రాణించిన క్రీడాకారులకు హెచ్‌సీఎల్ తరఫున వ్యక్తిగత పతకాలు బహూకరించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీవీఎన్ సత్య నారాయణ అధ్యక్షత వహించగా.. పీడీలు ఎల్. దుర్గారావు, టి. చంద్రకళ, పి. సింహాద్రి రమేష్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ❖ ప్రతి ఒక్క విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ప్రముఖ స్పెషలిస్ట్, మాజీ క్రికెటర్ బండ్లమూడి సుబ్బయ్య (గుంటూరు) పేర్కొన్నారు. స్థానిక ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యాయామ విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ కె. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నేటి యువత క్రీడలపై ప్రత్యేక ఆసక్తి కనబరచాలని పిలుపునిచ్చారు. వ్యాయామ విద్యా విభాగాధిపతి డి. యుగంధర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగాల్లో ఉన్న 3 శాతం స్పోర్ట్స్ కోటాను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బండ్లమూడి సుబ్బయ్య, కె.భాగ్యలక్ష్మి, యుగంధర్, అంజాద్ అలీ, రమేష్, తదితరులు

నూతన ఓటర్లుగా నమోదుకు అవకాశం

రాధానగర్‌లోని బీఎల్వో కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్ ధ్యానచంద్ర

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పద్దెనిమిది సంవత్సరాలు దాటిన యువత ఓటర్లుగా పేర్లను నమోదు చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరంలోని రాధానగర్ సామాజిక భవనంలోని పోలింగ్ కేంద్రాన్ని కమిషనర్ శనివారం సందర్శించారు. ధ్యానచంద్ర మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాలు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని, ఓటరు కార్డుల్లో ఉన్న తప్పులను సరిచేసుకోవాలని వెల్లడించారు. అర్హత కలిగిన ఓటర్లు వారి పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ❖ బందరు రోడ్డు, పంట కాలువ రోడ్డు, ఆటో నగర్, పటమట ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పోస్టర్ల కోసం ఏర్పాటు చేసిన గోడను పరిశీలించారు. ఆ గోడపైనే పోస్టర్లను అంటించాలని పేర్కొన్నారు. పటమటలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. జోనల్ కమిషనర్ కె.షమ్మీ, సీఎంహెచ్‌వో గోపాలనాయక్ పాల్గొన్నారు.

ముగిసిన పవిత్రోత్సవాలు

ఇంద్రకీలాద్రి: మూడు రోజులుగా ఇంద్రకీలాద్రిపై పాత యాగశాలలో నిర్వహిస్తున్న శ్రీపరాభవనామ సంవత్సర వార్షిక పవిత్రోత్సవాలు పూర్ణాహుతి క్రతువుతో శనివారం ముగిశాయి. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛరణల మధ్య పూజాద్రవ్యాలు ఉంచిన పట్టు చీరను మూటగా కట్టి మూడు సార్లు హోమగుండం చుట్టూ ప్రదక్షిణ చేశారు. అనంతరం హోమగుండంలో అగ్నిదేవుడికి రుత్వికులు సమర్పించారు. అనంతరం యాగశాలలో పూజించిన పవిత్ర జలాలతో దేవతామూర్తులను, ఆలయప్రాంగణాన్ని సంప్రోక్షణ చేశారు.

తెలుగు భాషాభ్యున్నతికి తోడ్పడాలి

వివిధ వేషధారణల్లో లిటిల్ బ్రెయిన్స్ విద్యార్థులు

సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలలో పూర్ణచంద్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ సీతారామయ్య

సిద్ధార్థ మహిళా కళాశాలలో..

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: అమ్మ లాంటి మాతృభాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని యువ కవి పిటి పార్కర్ అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శనివారం ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం, పీబీ సిద్ధార్థ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల సెమినార్ హాలులో యువ కవులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎం.మనోరంజని, డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల, కళాపీఠం కార్యదర్శి బి.వి.ఎస్.ప్రకాశ్, ఉపాధ్యక్షుడు టి.రమేశ్, తెలుగు విభాగాధిపతి సత్శ్రీ తదితరులు పాల్గొన్నారు. యువ కవితాగానంలో వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ❖ స్థానిక సిద్ధార్థ నగర్‌లోని లిటిల్ బ్రెయిన్స్ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో తెలుగు భాష, విశిష్టతను తెలియజేసేలా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తెలుగు సంప్రదాయ దుస్తులు ధరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి, ప్రిన్సిపల్ సుధా ప్రవీణ పాల్గొన్నారు. ❖ స్థానిక వీర మాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రముఖ రచయిత, భాషా పరిశోధకుడు డాక్టర్ జి.వి.పూర్ణచంద్‌ను ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య సత్కరించారు. ❖ సిద్ధార్థ మహిళా కళాశాలలో గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని నిర్వహించారు. కవయిత్రి విజయం అనే రూపకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.వి.దుర్గావతి, తెలుగు విభాగాధిపతి కె.సరళ తదితరులు పాల్గొన్నారు.

పీబీ సిద్ధార్థ కళాశాలలో మాట్లాడుతున్న యువ కవి పీటీ పార్కర్

లయోలలో.. కరెన్సీనగర్, న్యూస్‌టుడే: నేటి యువత సామాజిక మాధ్యమాల్లోనూ తెలుగు ఆనవాళ్లను కాపాడే ప్రయత్నం చేయాలని ప్రపంచ తెలుగు రచయితల సంఘం కార్యదర్శి జీవీ పూర్ణచంద్ అన్నారు. గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని ఆంధ్రా లయోల కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. పూర్ణచంద్ మాట్లాడుతూ ఆంగ్ల భాషను గౌరవిస్తూనే మాతృభాషను కాపాడుకునే బాధ్యత ప్రతి తెలుగువాడిపై ఉందన్నారు. ప్రాచీన తెలుగు సాహిత్యంలో తెలుగు మాధుర్యాన్ని ఆయన తెలియజేశారు. పండిత భాష గొప్పదనాన్ని వివరించారు. వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ అరుల్ జ్యోతి మాట్లాడుతూ మాతృభాషను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. గత రెండు రోజులుగా నిర్వహించిన వ్యాసరచన, పద్య పఠన, వక్తృత్వ పోటీల విజేతలకు అతిథులతో బహుమతులు, సర్టిఫికెట్లు అందించామని కళాశాల ప్రాచ్య భాషల విభాగ అధ్యక్షుడు కోలా శేఖర్ తెలిపారు.

విజేతలతో అతిథులు

తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక .. మొగల్రాజపురం(విజయవాడ సిటీ): తెలుగు కేవలం ఒక భాషగా కాకుండా ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవానికి ప్రతీకగా భావించాలని రాష్ట్ర అధికార భాషా సంఘం ఛైర్మన్ విక్రమ్ పూలా అన్నారు. మొగల్రాజపురంలోని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫారూఖ్ షుబ్లీ నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విక్రమ్ పూలాను సత్కరించారు.

ఛైర్మన్ విక్రమ్ పూలాకి నూతన వస్త్రాలను అందజేస్తున్న ఫారూక్ షుబ్లీ

మురుగు లీకేజీతో దుర్గంధం

పటమట లంక కోనేరు చెన్న కేశవరావు వీధిలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ గత 10 రోజులుగా పొంగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. లీకేజీతో దుర్వాసన, దుర్గంధం నలుదిశలా వ్యాపించి ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధిలోని వారంతా సంఘటితంగా మున్సిపల్ కమిషనర్‌కు రాతపూర్వకంగా తెలిపారు. - **న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

చెత్తలో విషపురుగుల తిష్ట

మాచవరం జమీందారు వీధిలో కొంత కాలంగా చెత్త తొలగించకపోవడంతో దుర్వాసన తాండవిస్తోంది. చెత్తలో విషపురుగుల తిష్ఠ వేసి రాత్రివేళ ఇళ్లల్లోకి వస్తున్నాయని మహిళలు ఆరోపిస్తున్నారు. సిబ్బందికి చెప్పినా తొలగించడలేదని, అధికారులు దృష్టి పెట్టి చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

న్యూస్‌టుడే, కరెన్సీనగర్

భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర

శోభాయాత్రలో ఆంధ్రప్రదేశ్ వికాస తరంగిణి సభ్యులు

బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి తిరు నక్షత్ర మహోత్సవాలు (జన్మదిన వేడుకలు) పురస్కరించుకుని శనివారం బెంజి సర్కిల్ నుంచి లబ్బీపేట వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు ఆధ్యాత్మిక శోభాయాత్ర నిర్వహించారు. భజన కీర్తనలు, శ్రీమన్నారాయణ నామస్మరణతో మర్మోగింది. నిర్వాహకులు మాట్లాడుతూ సమాజంలో మానవీయ విలువలను పెంపొందించడానికి, ప్రతి కుటుంబంలో ప్రేమ, గౌరవం, స్నేహభావాలు వర్ధిల్లడానికి స్వామి వారి అనుగ్రహంతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ముంతా మాధవీ భాస్కరరావు, వి.రాఘవన్, పచ్చిపులుసు వెంకట శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోమాంచకం చిత్రబృందం సందడి

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: నగరంలో రోమాంచకం చిత్ర బృందం శనివారం సందడి చేసింది. ప్రచారంలో భాగంగా నగరానికి వచ్చిన వారు ఎంజీ రోడ్డులోని ఓ హోటల్‌లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. హీరో సుమంత్ ప్రభాస్ మాట్లాడుతూ సినిమా చాలా క్యూట్, లైట్ హార్టెడ్ వైబ్స్‌తో కుటుంబమంతా కలిసి చూసేలా ఉంటుందని తెలిపారు. హీరోయిన్ అనంతిక సనిల్‌కుమార్ మాట్లాడుతూ ఈ చిత్రంలో తనది ఎంతో డిఫరెంట్ క్యారెక్టర్ అని, అందరికీ కచ్చితంగా నచ్చుతుందన్నారు. సమావేశంలో దర్శకుడు వేణు గోపాల్ రెడ్డి, నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా తదితరులు పాల్గొన్నారు.

4న సామూహిక ఉచిత వరలక్ష్మి వ్రతాలు

ఇంద్రకీలాద్రి: ఇంద్రకీలాద్రిపై సెప్టెంబరు 4న ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు దుర్గగుడి ఈవో శీనానాయక్ తెలిపారు. రూ. 1500 చెల్లించిన భక్తులకు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు, తెల్లరేషను కార్డు ద్వారా ఉచిత వ్రతానికి దరఖాస్తు చేసుకున్న వారికి ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

సెయింట్ జాన్స్‌లో ట్వింక్లింగ్ రెయిన్‌బో డే

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆరోగ్య వర్సిటీ సమీపంలోని సెయింట్ జాన్స్ ఆంగ్ల పాఠశాల ప్రీ ప్రైమరీ విభాగంలో శనివారం 'ట్వింక్లింగ్ రెయిన్‌బో' డే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించింది. విద్యార్థులు విబ్జియార్‌లోని ఏడు రంగులను ప్రతిబింబించేలా దుస్తులు ధరించి, ఒక్కో రంగు విశిష్టతను వివరించారు. పండ్లు, కూరగాయలు, పూల నుంచి సహజ రంగులను తయారు చేయడం, పాలకూర, బీట్‌రూట్, పసుపుతో టై అండ్ డై వేయడం, పాత టీ షర్టులకు రంగుల ముద్రణ, రంగులు చల్లడం, చేతి ముద్రలతో కళారూపాలను తయారు చేయడంలో విద్యార్థులు ఆసక్తి కనబర్చారు. పాఠశాల అధ్యక్షులు మోనికా సుమన్, కరస్పాండెంట్ సుమన్ త్యాగరాజ్, ప్రిన్సిపల్ షర్మిల, వైస్ ప్రిన్సిపల్ ఎం.శాంతి విరజ ఆసక్తిగా తిలకించారు.

వివిధ వేషధారణల్లో చిన్నారులు

చిన్నారుల సందడి

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: నగరంలోని నెక్స్ట్‌జెన్ జ్కూల్‌లో నర్సరీ నుంచి యూకేజీ విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణలతో స్టేజీపై తమ ప్రతిభ ప్రదర్శించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, స్టేజీ భయాన్ని తొలగించేందుకు ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది. అంబేడ్కర్ వేషధారణలో పాల్గొన్న రుధిర విజేతగా నిలిచింది. పోటీకి న్యాయనిర్ణేతలుగా డా.దేవీ మానస, డా.శిరీష వ్యవహరించారు. కార్యక్రమంలో స్కూలు సీఈఓ గౌతమీ కృష్ణ, ప్రిన్సిపల్ సుధ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న చిన్నారులు, న్యాయనిర్ణేతలు

నాణ్యమైన ఆభరణాలతోనే ఆదరణ

లబ్బీపేట (విజయవాడ సిటీ): ప్రముఖ ఆభరణాల సంస్థ 'ముకుంద జ్యువెలరీ' తన మొట్టమొదటి ఫ్యాక్టరీ ఔట్‌లెట్‌ను విజయవాడ ఎంజీ రోడ్డులోని పీవీఆర్ కాంప్లెక్స్, 'ది గోల్డ్ ఒయాసిస్' మొదటి అంతస్తులో శనివారం ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. వినియోగదారులకు నాణ్యమైన ఆభరణాలను అందుబాటు ధరల్లో అందిస్తూ సంస్థ వినియోగదారుల ఆదరణ, అభిమానాన్ని అందుకోవడం అభినందనీయమన్నారు. ముకుంద ఛైర్మన్ బత్తి నరసింహారెడ్డి, డైరెక్టర్లు నికితారెడ్డి, డి.కృష్ణ, ఎన్.బృందారెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల ఆధునిక అభిరుచులకు, సంప్రదాయ డిజైన్లకు అనుగుణంగా విభిన్న రకాల కలెక్షన్లను ప్రదర్శనకు ఉంచామన్నారు. షోరూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా కొనుగోలు చేసిన అన్ని రకాల ఆభరణాలపై సెప్టెంబర్ 6 వరకు తరుగు 6.99 శాతం మాత్రమే ఉంచినట్లు తెలిపారు.

ఫ్యాక్టరీ ఔట్‌లెట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి టి.జి.భరత్

దాడి సత్యవతికి ఘన నివాళి

విజయవాడ వన్‌టౌన్: స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ దాడి అప్పారావు సతీమణి దాడి సత్యవతి తొలి వర్ధంతి కార్యక్రమం శనివారం కొత్తపేటలోని వారి నివాసంలో జరిగింది. పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు, కూటమి నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

మంత్రి దుర్గేష్‌ను కలిసిన ఎస్ఎస్ రావత్

పటమట, న్యూస్‌టుడే: పర్యాటక, సాంస్కృతిక శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఏఎస్ అధికారి షంషేర్ సింగ్ రావత్ శనివారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్‌ను పటమటలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రావత్‌కు మంత్రి దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి, సాంస్కృతిక రంగ పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురూ చర్చించారు. పీపీపీ విధానంలో పెట్టుబడులను ఆకర్షించడం, పర్యాటక ఒప్పందాలను వేగవంతం చేయడం, నూతన పర్యాటక పాలసీ అమలు, ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మంత్రి నేతృత్వంలో పర్యాటక, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎస్ఎస్ రావత్ తెలిపారు

సంస్థల స్థాయి పరిశోధనలతోనే గుర్తింపు

కరెన్సీనగర్: ఆంధ్రా లయోల కళాశాల బీబీఏ విభాగం ఆధ్వర్యంలో 'మాన్యుస్క్రిప్ట్- అకడమిక్ రైటింగ్- నాణ్యమైన పబ్లిషింగ్- రీసెర్చ్ ఇంటిగ్రిటీ' అంశంపై జాతీయ బోధనాభివృద్ధి కార్యక్రమాన్ని శనివారం కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయోల ఇంజినీరింగ్ కళాశాల ఎంబీఏ ఆచార్యులు దీపక్ మతివతానన్ విచ్చేసి మాట్లాడుతూ సంస్థల స్థాయిని పెంచడంలో నాణ్యమైన పరిశోధన పోషించే కీలకపాత్రను వివరించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్), నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) గ్రేడింగ్, ఎన్‌బీఏ అక్రిడిటేషన్లతో కళాశాల స్థానాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో వివరించారు. కళాశాల కరస్పాండెంట్ ఎ.ఫ్రాన్సిస్ జేవియర్, ప్రిన్సిపల్ మిల్కీయోర్, వైస్ ప్రిన్సిపాళ్లు రాయప్ప, అరుల్ జ్యోతితోపాటు వ్యాపార పరిపాలన విభాగాధిపతులు వరలక్ష్మి, దుర్గ పావని, వాసవి, నరేష్ పర్యవేక్షించారు.

దీపక్ మతివతానన్‌ను సన్మానిస్తున్న ఫాదర్లు ఫ్రాన్సిస్ జేవియర్, మిల్కీయోర్ తదితరులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

అదనపు కట్నం కోసం వేధిస్తున్నారంటూ ఫిర్యాదు

కృష్ణలంక, న్యూస్‌టుడే: అదనపు కట్నం కోసం వేధిస్తున్నారన్న ఫిర్యాదుపై కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం బాలాజీనగర్ కొత్త ఆంజనేయస్వామి గుడి వీధికి చెందిన కనపాక కుమారికి, మేనమామ నాగరాజుకు 2021 జూన్ 2న వివాహమైంది. వారికి ఇద్దరు సంతానం. వివాహ సమయంలో ఆమె తల్లిదండ్రులు వరకట్నం కింద 80 సెంట్ల స్థలం, రూ.4 లక్షల నగదు, ఏడు తులాల బంగారం ఇచ్చారు. వివాహానంతరం కొద్ది రోజులకు అతడు భార్యను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేస్తూ మద్యానికి ఇతరత్రా వ్యసనాలకు లోనయ్యాడు. అతడి ఆగడాలకు అత్త, ఆడపడుచులు తదితరులు వత్తాసు పలుకుతూ అదనపు కట్నం తేవాలంటూ తనను, పిల్లలను వేధింపులకు గురి చేస్తున్నట్లు బాధితురాలు శనివారం కృష్ణలంక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం

కృష్ణలంక, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని కృష్ణలంక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు బస్‌స్టేషన్ ఇన్‌గేట్ వద్ద శనివారం ఉదయం 30- 40 ఏళ్ల మధ్యవయస్కుడి మృతదేహం ఉందన్న సమాచారంతో ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి వ్యక్తి ఎవరైందీ, ఏప్రాంతానికి చెందిందీ తదితర వివరాలు లభించలేదన్నారు. మృతుడి శరీరంపై నలుపు రంగు టీషర్టు, సిమెంటు రంగు ట్రాక్ ప్యాంట్ ఉన్నట్లు తెలిపారు. కుడి మోచేతి మీద, మోచేతి కింద పచ్చబొట్లు ఉన్నాయని.. మృతుడి వద్ద సిద్ధార్థ కళాశాల నుంచి కాళేశ్వరరావు మార్కెట్ వద్దకు వెళ్లిన బస్ టికెట్ ఉన్నట్లు వివరించారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు.

STOCK MARKETలో
డబ్బులు సంపాదించడం ఎలా?
తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించడం ఎలా?
SEND "HI"
630 323 5744
for Free Pass
FREE SEMINAR
AUGUST 30th SUNDAY
11 am, 3 pm, 7 pm
ILAPURAM CONVENTION CENTRE HANUMANPET, VIJAYAWADA
KRISHNA KAILAS
703 280 4888
703 280 5888

శ్రద్ధాంజలి

జననం 20-08-1939 (శనివారం)
మరణం 26-08-2026 (బుధవారం)
శ్రీ నందిగం రామ మోహన రావు గారు
వేంపాడు గ్రా॥ పెదపాడు మండలం, ఏలూరు జిల్లా.
మీ మరణం మాకు తీరని లోటు.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాము...
కుటుంబ సభ్యులు మరియు బంధువులు
నందిగం వెంకట రమణ - 94413 17816, 94949 95000

(c) eenadu

నందిగామ
•నందిగామ •జగ్గయ్యపేట

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

నందిగామ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. స్థానిక కాకాని నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించి అర్జీలను స్వీకరించారు. వీటిపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గతంలో మాదిరి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా నేరుగా ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు అప్పగించారని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు రేపు

నందిగామ: నందిగామ ఆర్వో కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సందర్భంగా స్పెషల్ ఆధార్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ లోవరాజు తెలిపారు. పేరు, చిరునామా, చరవాణి నంబర్ల వంటి వివరాలను ఉచితంగా సవరించుకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఒరిజినల్ బాండ్లు పోయినవి
[illegible] S/o రామయ్య గండ్రాయి గ్రామం వారి KDCC బ్యాంక్, జగ్గయ్యపేట బ్రాంచిలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన 50 లక్షల విలువ గల ఒరిజినల్ బాండ్లు ది.22-08-2026న గండ్రాయి నుండి జగ్గయ్యపేట KDCC బ్యాంక్ వద్దకు వచ్చే దారి మధ్యలో పోయినవి.
ఫిక్స్‌డ్ డిపాజిట్స్ బాండ్లు నెంబర్లు
1. 306004989846
2. 306004989497
3. 306005510212
4. 306005563264
5. 306005878560
పై నెంబర్లు గల బాండ్లు ఎవరికైనా దొరికిన యెడల క్రింది నెంబర్‌కు తెలిపి అందించగలరు.
96188 73729

31న కానుకల లెక్కింపు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: ఈనెల 31న మండలంలోని అంబారుపేట సత్యమ్మ తల్లి హుండీ కానుకలను లెక్కిస్తున్నామని ఆలయ ఈవో పీవీకే సీతారామమ్మ, ఛైర్మన్ ఎం.మాధవరావు శనివారం తెలిపారు. ఉదయం 9 గంటలకు దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో కానుకలు లెక్కింపు ఉంటుందని చెప్పారు.

శివాలయం కోనేరు ఆక్రమణలపై.. దృష్టిసారిస్తాం

ఆర్డీవో అనిల్ కుమార్

నందిగామ శివాలయం కోనేరు ఆక్రమణలను తొలగించాలని కలెక్టర్ లక్ష్మీశ దృష్టి సారించారని స్థానిక ఆర్డీవో జి.అనిల్ కుమార్ వెల్లడించారు. శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో డయల్ యువర్ ఆర్డీవో కార్యక్రమంలో అనిల్‌కుమార్‌కు కోనేరు ఆక్రమణలను తొలగించాలని పెద్ద సంఖ్యలో ఫోన్లు వచ్చాయి. దీనిపై ఆయన స్పందిస్తూ అన్ని విషయాలను పరిశీలించి తుది నిర్ణయాన్ని వెల్లడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన సమస్యలపై సోమవారం నుంచి ప్రతి రోజు అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారు.

? ముసునూరులో రీ సర్వేలో మా భూమి 23 సెంట్లు తగ్గింది. గత మూడేళ్ల నుంచి అధికారుల చుట్టూ తిరిగి ఫిర్యాదు చేసినా అసలు పట్టించుకోవడం లేదు. **- నలజాల సత్యనారాయణ, పెనుగంచిప్రోలు**

✔ దీనిపై సర్వే శాఖ అధికారులతో మళ్లీ సర్వే చేయించి తప్పకుండా న్యాయం చేస్తాం.

? మాగల్లు గ్రామంలో 22ఏలో నిషేధిత జాబితాల్లో భూములు ఉండడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తోడేళ్ల వాగులో ఆక్రమణలు, మాగల్లు నుంచి శనగపాడు వెళ్లే డొంక రోడ్డు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి. **- మాచవరపు రామకోటేశ్వరరావు, మాగల్లు**

✔ దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న భూములపై ఉన్న నిషేధిత జాబితాపై ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోవాలి. తోడేళ్ల వాగు, శనగపాడు డొంక రోడ్డును సర్వే చేయించి ఆక్రమణలు తొలగిస్తాం.

? నందిగామ శివాలయం కోనేరు ఆక్రమణలను తొలగించాలి. హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా ఎందుకు జాప్యం చేస్తున్నారు. **- తొర్లికొండ సీతారామయ్య, రోహిణి, సత్యంబాబు, సాయిబాబు, సురేష్, విజయ్, పూర్ణచంద్రరావు, రామనుజయ, శ్రీనివాసరావు, నందిగామ**

ఆర్డీవో: కోనేరు ఆక్రమణ తొలగింపుపై వారం రోజుల్లో కలెక్టర్ నిర్ణయం తీసుకుంటారు.

? నందిగామ మండలం దాములూరు గ్రామం వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్డు 27, 28 కిలోమీటర్ల వద్ద వరదలకు దెబ్బతింది. **- జవ్వాజి రాధాకృష్ణ**

✔ ఆర్‌అండ్‌బీ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తాం.

? పెనుగంచిప్రోలు మండలం లింగగూడెంలో తమ భూమిలో విస్తీర్ణం తగ్గిందని పీజీఆర్‌ఎస్‌లో ఫిర్యాదు చేసినా పరిష్కారం కాలేదు. **- లగడపాటి రామారావు, పెనుగంచిప్రోలు**

✔ తహసీల్దారుతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం.

? పెనుగంచిప్రోలులో 452-1లో 67 సెంట్ల భూమి ఉంది. గతంలో ఉన్న సర్వే రాళ్లు తొలగించారు. **- మార్కపూడి ప్రభుజీ, పెనుగంచిప్రోలు**

✔ తప్పకుండా పరిశీలిస్తాం.

? నందిగామ పురపాలక సంఘం పరిధిలోని అనాసాగరంలో శ్మశానం ఆక్రమణలకు గురైంది. **- తొర్లికొండ సీతారామయ్య**

✔ సర్వే చేయించి ఆక్రమణలు తొలగిస్తాం. **- నందిగామ, న్యూస్‌టుడే**

? నందిగామ డివిజన్‌లో కొందరు తహసీల్దార్లు సక్రమంగా పని చేయడం లేదు. **- కటారపు పుల్లయ్య, నందిగామ**

✔ అధికారుల పని తీరుపై సమీక్షిస్తాం.

? కంచికచర్ల మండలం గొట్టిముక్కలలో రీసర్వేలో 60 సెంట్లు, వత్సవాయి మండలం చిన్నమోదుగపల్లిలో రీసర్వేలో 33 సెంట్ల భూమి తగ్గింది. **- గోగినేని చంద్రశేఖర్ (గొట్టిముక్కల), బొజ్జా వెన్నా చిన్నమోదుగపల్లి**

✔ సిబ్బందితో మళ్లీ సర్వే చేయిస్తాం.

? పెనుగంచిప్రోలులో మునేరు కాజేవే నాలుగు కానాలు పూర్తిగా పూడిపోయాయి. **- మురుకుట్ల బ్రహ్మయ్య**

✔ దీనిపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం.

? జగ్గయ్యపేటలో సర్వే నంబరు 89లో తమ స్థలం ప్రహరీ ఆక్రమణ కూల్చివేశారు. **- లక్ష్మీనారాయణ, విశ్రాంత అధ్యాపకుడు, జగ్గయ్యపేట**

✔ తహసీల్దారు, రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలిస్తాం.

? కేశవీరునిపాడులో రీసర్వేలో తప్పులు జరిగాయి. మళ్లీ సర్వే చేయాలని కోరి మూడు నెలలు అవుతున్నా ప్రయోజనం లేదు. తమ భూమికి రీసర్వేలో ఎల్‌పీఎం నంబర్లు తప్పుగా నమోదు చేశారు. **- నెలకుదటి మస్తాన్‌రావు, దర్శి సైదేశ్వరావు, కేశవీరునిపాడు**

✔ సర్వేయర్ పంపించి తప్పులు సరి చేయిస్తాం.

? మునగచర్లలో 50 గజాల భూమిని 22ఏ నుంచి తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ స్థలానికి హద్దులు చూపించలేదు. **- కేసాని మధుమోహన్**

✔ సిబ్బందితో సర్వే చేయించి హద్దులు నిర్ణయిస్తాం.

? మునగచర్లలో 2.10 ఎకరాల భూమి ఉంది. రీసర్వేలో భూమి తగ్గింది. **- చిరుమామిళ్ల శ్రీనివాసరావు**

✔ వీఆర్వో, సర్వేయర్‌లతో భూమి కొలిపించి పరిశీలిస్తాం.

? జగ్గయ్యపేట మండలం వేదాద్రిలో 2.25 ఎకరాల భూమిని వేరే వాళ్ల పేరుతో పాస్ పుస్తకం ఇచ్చారు. మా దగ్గర అన్ని రకాల డాక్యుమెంట్లు ఉన్నాయి. **- విజయ నరసింహారావు**

✔ దీనిపై తహసీల్దారు, సిబ్బందితో మాట్లాడి తగిన అన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

ప్రథమ చికిత్సపై అవగాహన

సిబ్బందికి వివరిస్తున్న రాధిక

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక దినకరా లైఫ్ సైన్స్ కర్మాగారంలో శనివారం సిబ్బందికి ప్రథమ చికిత్స పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదానికి గురైన వారికి వైద్య సహాయం అందే లోపు ప్రథమ చికిత్స అందించే విధానాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. పరిశ్రమ యాజమాన్య ప్రతినిధి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.సతీష్‌కుమార్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ట్రైనర్ రాధిక హాజరై ప్రమాదాలు, గాయాలు, రక్తస్రావం, స్పృహ కోల్పోవడం వంటి తదితర అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన విధానాలను వివరించారు. సొసైటీ జిల్లా నిర్వహణ కమిటీ సభ్యుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో భూములు సారవంతం

నందిగామ, న్యూస్‌టుడే: సేంద్రియ ఎరువులతో సాగు చేయటం వల్ల మంచి దిగుబడులు వస్తాయని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో సేంద్రియ ఎరువుల విక్రయ కౌంటర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు సేంద్రీయ ఎరువులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. డీఎన్‌ఏ సేంద్రియ ఎరువుల వల్ల భూములు సారవంతం అవుతాయని చెప్పారు. సహజంగా సేంద్రియ ఎరువులకు డీఎన్‌ఏ జోడించడం వల్ల అదనపు ప్రయోజనాలు కలుగుతున్నాయని తెలిపారు. భూముల్లో సూక్ష్మజీవులు అభివృద్ధి చెందేందుకు తగిన వనరులను కల్పించాలని చెప్పారు. ఎరువుల ధరలు భారీగా పెరుగుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డీఎన్‌ఏ సేంద్రీయ ఎరువులను తయారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్, గాంధీ, కార్యదర్శి నాగుల వంచ వెంకట నరసింహారావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎరువు బస్తా పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య

ఘనంగా క్రీడా దినోత్సవం

క్రీడా జ్యోతితో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని చిల్లకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన క్రీడా దినోత్సవంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడా జ్యోతి వెలిగించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులతో కలిసి క్రీడా జ్యోతితో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలో దోమల వృద్ధిని అరికట్టి, ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే చర్యల్లో భాగంగా శనివారం ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రావు ఆదేశాల మేరకు మురుగు కాలువల వద్ద ఫాగింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామమూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వెంకటేశ్వరరావు

నందిగామలో..

నందిగామ జడ్పీహెచ్‌ఎస్‌లో..

అద్భుతం.. తెలుగు భాష గొప్పదనం

తెలుగు భాషా గొప్పదనం గురించి రాబోయే తరాలు మార్చిపోకుండా ప్రజలందరూ తెలుగులోనే మాట్లాడాలని పలువురు వక్తలు సూచించారు. శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని నందిగామ, జగ్గయ్యపేట నియోజక వర్గాల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, గ్రంథాలయాల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. తెలుగు భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ★ నందిగామ కేవీఆర్ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎంఎంవీవై స్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కళాశాల తెలుగు విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ లగడపాటి సంగయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రథమ ఇంటర్ తెలుగులో నూటికి నూరు మార్కులు సాధించిన నక్కా మయూరి, కోడిరెక్క సంధ్య(98మార్కులు), షేక్ ఆసిఫ్(99 మార్కులు)లకు ఒకొక్కరికి రూ.వెయ్యి చొప్పున తెలుగుశాఖాధిపతి చాట్ల కిశోర్ సౌజన్యంతో అందజేశారు.

- న్యూస్‌టుడే బృందం

వత్సవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

లింగాలపాడులో విద్యార్థులకు బహుమతులిస్తూ..

కాకతీయ అపోలో పాఠశాలలో..

వేషధారణలో విద్యార్థులు, పక్కన ఉపాధ్యాయులు

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వర్లు, పక్కన ఎస్సై అర్జున్

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. స్థానిక తపోవన్ స్కూలులో శనివారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులు చరవాణికి దూరంగా ఉండాలని చెప్పారు. ఎస్సై అర్జున్ పాల్గొన్నారు.

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని నారాయణ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎస్సైలు రాజు, శంకర్ నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు తెలుగు భాష గొప్పతనం, క్రీడల ప్రాముఖ్యత, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ★ మండలంలోని బండిపాలెంలో పల్లె నిద్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు.

కార్యక్రమంలో ఎస్సైలు రాజు, శంకర్‌నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి

లారీ ఢీకొని.. మహిళ మృతి

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: చిల్లకల్లు అండర్ పాస్ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిల్లకల్లుకు చెందిన పల్లపు స్వరాజ్యం(79) శనివారం ఉదయం టిఫిన్ కోసం రహదారిపైకి వచ్చారు. ఆ సమయంలో లారీ ఢీకొట్టి ఆమెపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుమారుడు సీతారాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

నకిలీ కలుపు మందుతో మోసం

చట్టన్నవరం(వీరులపాడు), న్యూస్‌టుడే: మండల పరిధి చట్టన్నవరానికి చెందిన రైతు కొమ్మినేని వెంకటపతి 6 ఎకరాల సుబాబుల్ తోట సాగు చేస్తున్నారు. కలుపు పెరగడంతో ఏజెంట్ సిఫార్సు చేసిన సైనెర్జీ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన రెండు రకాల మందులను కంచికచర్లలోని ఓ ఎరువుల దుకాణంలో రూ.4,350తో ఈ నెల 14వ తేదీన కలుపు మందు కొనుగోలు చేసి పిచికారీ చేయించారు. కలుపు తగ్గకపోగా విపరీతంగా పెరిగింది. దుకాణం యజమానిని, ఏజెంట్‌ను సంప్రదించగా ఫలితం లేదని రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేసేది లేక కూలీలతో కలుపు తీయించానని వాపోయారు. నకిలీ మందులు సరఫరా చేసిన వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి'

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రమణయ్య డిమాండు చేశారు. శనివారం టెట్ పరీక్షలపై ఆర్డీవో, తహసీల్దారు, ఎంఈవో-1లకు వినతి పత్రాలిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. . అయిదేళ్లలోపు ఉద్యోగ విరమణ చేసే ఉపాధ్యాయులకు సుప్రీంకోర్టు టెట్ నుంచి మినహాయింపు ఇచ్చినా వీరి ఉద్యోగోన్నతికి టెట్ తప్పనిసరి చేశారని చెప్పారు. యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరావు, మండల శాఖ అధ్యక్షుడు ఎం.వి.ఎస్.ఎన్ బెనర్జి, గడ్డం లక్ష్మీనారాయణ, కె.లక్ష్మీనారాయణ, సీహెచ్.నరసింహారావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'సర్' నోటీసులపై విచారణ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మాగల్లు గ్రామ సచివాలయంలో శనివారం సమగ్ర ఓటర్ల జాబితా సవరణ(సర్)లో ఇచ్చిన నోటీసులపై ఏఈఆర్వో నామేశ్వరరావు విచారణ చేశారు. నోటీసులందుకున్న వారు తగిన ఆధార్ తదితర ధ్రువపత్రాలతో విచారణకు హాజరయ్యారు. కొందరిని వీడియో కాల్ ద్వారా విచారించారు. వీఆర్వో గోపి, పంచాయతీ కార్యదర్శి నాగరాణి, సంక్షేమ సహాయకుడు హరగోపాల్ పాల్గొన్నారు.

కారు ఢీ.. ముగ్గురికి గాయాలు

కీసర(కంచికచర్ల) : రక్షా బంధన్ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన ఆడిదల మానస కుమారుడు రియాన్స్‌తో కలిసి కీసరలోని తమ్ముడు ఇంటికి వచ్చారు. రాఖీ కట్టిన అనంతరం శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు తిరిగి వెళ్లేందుకు కుమారుడు, తన తల్లి వెంకటలక్ష్మితో కలిసి కీసర మెయిన్ రోడ్డుకు వచ్చారు. బస్సు ఎక్కేందుకు కీసర టోల్‌ప్లాజా సమీపంలో వారందరూ రోడ్డు దాటుతున్న క్రమంలో హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న కారు ఢీకొంది. దీంతో తల్లి వెంకటలక్ష్మి, కుమారుడు రియాన్స్‌కు గాయాలయ్యాయి. మానస స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరిని స్వర్ణ టోల్‌ప్లాజా అంబులెన్స్‌లో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

(c) eenadu

తిరువూరు

• తిరువూరు • మైలవరం

'ప్రజలపై పన్నుల భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం'

మైలవరం(జి.కొండూరు), న్యూస్‌టుడే : దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతూ ప్రజలపై పన్నుల భారాలు మోపుతున్న భాజపా పాలనకు స్వస్తి పలకాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. మైలవరం పోరాటనగర్‌లో శనివారం నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. రాజ్యాంగంలోని ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్న స్వార్థ పాలకుల నుంచి దేశాన్ని కాపాడుకునేందుకు సెప్టెంబరు 1న సీపీఐ చేపట్టిన చలో దిల్లీ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

హరికృష్ణ సేవలు మరువలేనివి

గొల్లపూడి: దేవినేని ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో..

మైలవరంలో మౌనం పాటిస్తున్న కూటమి నాయకులు, కార్యకర్తలు

గొల్లపూడి, న్యూస్‌టుడే : సినీ, రాజకీయ రంగంలో నందమూరి హరికృష్ణ అందించిన సేవలు మరువలేనివని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఆయన చిత్రపటం వద్ద ఉమామహేశ్వరరావు, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. హరికృష్ణ సేవలను కొనియాడారు.

మైలవరం(ఇబ్రహీంపట్నం (గ్రామీణం), న్యూస్‌టుడే : మైలవరం శాసన సభ్యుడు కార్యాలయంలో శనివారం నందమూరి హరికృష్ణ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన ప్రజాప్రతినిధిగా, చైతన్య రథసారథిగా అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా స్థానిక ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీలో గ్రామానికి చెందిన పిడపర్తి మోహనరెడ్డి సహకారంతో అన్నదానం నిర్వహించినట్లు సొసైటీ అధ్యక్షుడు విజయ్ కుమార్ తెలిపారు. అరుణ్, వెంకటకృష్ణ, నరేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 90329 22364, మైలవరం: 80085 74705

స్పందన: ★ కొత్త రేపూడి బీసీ కాలనీ శివారులో ఇళ్లలోని వ్యర్థాలను రోడ్డు పక్కన వేస్తున్నారని రామకృష్ణ 'ఈనాడు' మేమున్నాం...మీకు తోడుగా ద్వారా సమస్యను పంచాయతీ అధికారులకు చెప్పగా, వారు పారిశుద్ధ్య కార్మికులను పంపించి శుభ్రం చేయించారు. ★ ఎ.కొండూరు సీఎస్ఐ చర్చి ఎదురు వీధిలో చేతి పంపు మరమ్మతులకు గురైందని రంగయ్య అధికారులకు తెలిపారు. వెంటనే స్పందించి బాగు చేయించి సమస్య పరిష్కరించారు. ★ సోమ్లా తండాలో దోమలు ఎక్కువగా ఉన్నాయని ఫణి అధికారులకు ఫిర్యాదు చేయగా వారు మందుపిచికారీ చేయించారు. - న్యూస్‌టుడే, ఎ.కొండూరు

? కోడూరు గ్రామంలో శ్మశన వాటిక, మెయిన్ సెంటర్‌లోని బావి పక్కన పంచాయతీ చేతి పంపులు మరమ్మతులకు గురయ్యాయి. - శ్రీనివాసరావు, గ్రామస్థుడు

✔ సిబ్బందిని పంపి మరమ్మతులు చేయిస్తాం. నీటి సరఫరా పునరుద్ధరిస్తాం. - నారాయణరావు, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, జి.కొండూరు

టెట్‌లో అర్హత మార్కులు తగ్గించాలని వినతి

తిరువూరు, న్యూస్‌టుడే : సర్వీసులో ఉన్న వారికి టెట్‌లో అర్హత మార్కులు తగ్గించాలని పలువురు ఉపాధ్యాయులు కోరారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం తిరువూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఉపాధ్యాయులకు టెట్‌ను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలన్నారు.

తిరువూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయుల నిరసన

ప్రత్యేక దృష్టి.. ఇళ్ల బాట పట్టి..

ఏఎస్‌డీడీ ఓట్లపై శ్రద్ధ తీసుకుంటున్న రాజకీయ పార్టీలు

గుంటుపల్లిలోని పోలింగ్ కేంద్రంలో బీఎల్‌వోకు ఫారం-6 అందిస్తున్న భాజపా నేతలు

సేకరించడానికి వీలు లేని(అన్ కలెక్టబుల్) జాబితాలో ఉంచిన ఓటర్లపై రాజకీయ పార్టీల నాయకులు దృష్టి సారించారు. మైలవరం నియోజకవర్గంలో మొత్తం 2,85,168 ఓటర్లలో 20,709 మందిని ఏఎస్‌డీడీ(ఆచూకీ లేని వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, మృతి చెందిన వారు, డూప్లికేట్) విభాగాల కింద అన్ కలెక్టబుల్‌లో చేర్చారు. వీటిలో ఆచూకీ లేని వారు 665, శాశ్వతంగా వలస వెళ్లిన వారు 5,192, చనిపోయిన వారు 9,731, డూప్లికేట్ 5,091, ఇతర కారణాలు 30 ఓట్లు ఉన్నట్లు వెల్లడించారు. ఈ ఓటర్లకు డిజిటైజేషన్ కాకపోవడంతో ముసాయిదా జాబితాలో వీరి ఓట్లు ఉండవు. తొలగించిన ఓట్ల కింద గుర్తించారు. వీటిలో మృతి చెందిన వారివి తొలగించేందుకు, మిగిలిన వారి ఓట్లు పునరుద్ధరణకు ప్రభుత్వం పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తోంది. దీంతో రాజకీయ పార్టీల నాయకులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ జాబితా మేరకు ఆ ఓటర్లను కలిసేందుకు వారి ఇళ్లకు వెళ్తున్నారు. - ఇబ్రహీంపట్నం గ్రామీణం, గుంటుపల్లి, న్యూస్‌టుడే

విచారణ చేస్తూ...

ఇప్పటికే ప్రధాన పార్టీలు పోలింగ్ బూత్‌ల వారీగా ఏఎస్‌డీడీ జాబితా తీసుకుని, ప్రతి ఓటరు ఇంటికెళ్లి విచారణ చేపట్టారు. మృతుల పేర్లు తొలగించేందుకు స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల నుంచి మరణ ధ్రువపత్రాలు సేకరిస్తున్నారు. వలస వెళ్లిన వారు నిజంగానే వారు స్థానికంగా ఉంటే వారి ఓట్ల పునరుద్ధరణకు ప్రభుత్వం నిర్దేశించిన గుర్తింపు, ధ్రువపత్రాల సేకరణలో ఆయా కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. నిబంధనల మేరకు ఓటు హక్కు వచ్చిన యువతీ, యువకులకు నూతన ఓటరుగా నమోదుకు, ఏఎస్‌డీడీ జాబితాలోని ఓట్లు తిరిగి పొందేందుకు అవకాశం లేకపోవడంతో ఫారం-6 ద్వారా మళ్లీ కొత్తగా ఓటు నమోదు చేయిస్తున్నారు. రాజకీయ నాయకులు వీరిని వెంటబెట్టుకుని ఆయా పత్రాలతో పోలింగ్ కేంద్రాలకెళ్లి బీఎల్‌వోలను కలిసి ఓటు తిరిగి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో తనిఖీలు

తిరువూరు: పట్టణంలోని 8వ స్వర్ణ వార్డు సచివాలయంలో శనివారం జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. గర్భిణులకు అందుతున్న ప్రసూతి సేవలు, హైరిస్క్ గర్భిణులను గుర్తించే విధానం, రక్తహీనత నివారణ, చికిత్సకు చేపడుతున్న చర్యలు, ప్రసవానంతరం సేవలను సమగ్రంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాల్లో గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్ది ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, మాతా, శిశు మరణాల రేటును తగ్గించేందుకు సమన్వయంతో కలిసి పని చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మునుకుళ్ల ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.

ఆర్థిక అంశాలపై అవగాహన పెంచుకోండి

ప్రసంగిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

గుంటుపల్లి (ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే : మహిళలు వ్యాపారాలను ప్రారంభించి, వాటిని లాభాల దిశలో నిర్వహించేందుకు అవసరమైన ఆర్థిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. గుంటుపల్లి రైజ్ కేంద్రంలో శనివారం ఫిక్కీ ఎఫ్ఎల్‌వో విజయవాడ చాప్టర్ సహకారంతో స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలకు నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత శిక్షణను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వ్యాపారంలో వచ్చిన ఆదాయాన్ని పొదుపు చేసుకుంటూ వ్యయాలను నియంత్రించుకుంటూ ముందుకు సాగాలని కోరారు. వ్యాపార విస్తరణకు భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. ఫిక్కీ ఎఫ్ఎల్‌వో విజయవాడ చాప్టర్ ఛైర్‌పర్సన్ సుప్రియ, సంస్థ కోశాధికారి తుల్జా భవానీ, డీఆర్‌డీఏ పీడీ నాంచారరావు, రైజ్ మేనేజర్ తేజస్విని పాల్గొన్నారు.

అనాథ చిన్నారులకు సాయం

గొల్లపూడి, న్యూస్‌టుడే : స్థానిక ఎస్‌కేసీవీ అనాథ పిల్లల ఆశ్రమంలోని చిన్నారులకు గొల్లపూడిలోని ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు అండగా నిలిచారు. రక్షాబంధన్ పురస్కరించుకుని కొంత నగదు సేకరించి, చిన్నారులకు అవసరమైన నిత్యావసర సరకులను కొనుగోలు చేసి వారికి శనివారం అందజేశారు. కళాశాల జోనల్ బాధ్యుడు పి.కృష్ణారావు, డీన్ శంకరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రెండేళ్లలో పనులు పూర్తి

కొండపల్లి, న్యూస్‌టుడే : కొండపల్లి అభివృద్ధికి కేటాయించిన రూ.96 కోట్లను రాబోయే రెండేళ్లలో పూర్తి చేసి కొండపల్లిని ఉత్తమంగా నిలబెడతామని పురపాలిక సంఘ ఛైర్మన్ చిట్టిబాబు అన్నారు. కొండపల్లి పురపాలికలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన శనివారం మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ శ్రీను, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకారం అవసరం

మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ, పక్కన రామచంద్రరావు, గిరిబాబు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని డీసీపీ బి.లక్ష్మీనారాయణ కోరారు. మండల పరిధిలోని కంభంపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన పల్లె నిద్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు గొడవలు, ఘర్షణలకు దూరంగా ఉండాలని సూచించారు. మైలవరం ఏసీపీ రామచంద్రరావు, తిరువూరు సీఐ గిరిబాబు, ఎ.కొండూరు ఎస్సై మహాలక్ష్మణుడు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా

ఎ.కొండూరు: ప్రజాసమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో కంభంపాడు దళితవాడలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. డ్రెయినేజీ, వీధి దీపాలు, తాగునీటికి ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తిరువూరు ఎమ్మెల్యే శ్రీనివాసరావు

దేవాలయాల్లో శ్రావణ శోభ

అన్నేరావుపేటలో..

మెట్టగుట్టలో..

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : శ్రావణ మాసం సందర్భంగా అన్నేరావుపేట గ్రామంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం పూజారి కె.రాంచంద్ ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే : మెట్టగుట్ట శేషాచల శ్రీనివాస స్వామి ఆలయంలో ప్రధానార్చకుడు శ్యామ్‌సుందరాచార్యుల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. గుడి కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

జెండా ఊరేగింపు..: గంపలగూడెం, న్యూస్‌టుడే : శ్రావణ మాసం సందర్భంగా గంపలగూడెంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించేందుకు గ్రామస్థులు శుక్రవారం ప్రారంభించిన రామబ్రహ్మం జెండా ఊరేగింపు శనివారం మధ్యాహ్నం ముగిసింది. ముస్లిం సోదరులు జెండాను ఊరేగించగా ఆర్.వీరారెడ్డి, కె.రవికుమార్ పర్యవేక్షించారు.

రామబ్రహ్మం జెండాకు పూజలు చేస్తున్న గ్రామస్థులు

వైభవంగా పుష్పయాగం..: గొల్లపూడి, న్యూస్‌టుడే : గొల్లపూడి సూరాయిపాలెంలోని శ్రీఅభయ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో పుష్పయాగాన్ని శనివారం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

ఉపాధ్యాయులతో చర్చిస్తున్న సీపీఎం నాయకులు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : మండల పరిధిలోని చైతన్య నగర్ వద్ద ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలను సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆ పార్టీ నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు. డార్మెటరీ, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించి, ఇన్‌ఛార్జి హెచ్ఎం పి.అనురాధను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కోరారు.

ఎ.కొండూరు తహసీల్దార్‌గా వైకుంఠరావు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : తిరువూరు రెవెన్యూ కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తున్న వైకుంఠరావు ఎ.కొండూరు మండల తహసీల్దార్‌గా నియమితులయ్యారు. ఇప్పటి వరకు తహసీల్దార్‌గా పని చేసిన ఉదయ్ భాస్కరరావు సెలవులో ఉన్నారు. ఈ మేరకు వైకుంఠరావు శనివారం బాధ్యతలు స్వీకరించగా రెవెన్యూ సిబ్బంది ఆయన్ను సత్కరించారు.

CHANGE OF NAME

I, ZUVERIA BANU, D/o. Mohammad Shanawaz, Resident of D/No: 12-14-28, Dalavai Vari Street, Islampet, Vijayawada- 520 001, A.P. State that in all my Educational Records, My Father's and Mother's names are wrongly mentioned as **MOHAMMAD SHAH NAWAZ and SHAGUFTHA BANU.** My Father's and Mother's Correct Names are **MOHAMMAD SHANAWAZ and SHAGUFTA BANU.**

CHANGE OF NAME

I, SIDRA FATHIMA, D/o. Mohammad Shanawaz, Resident of D/No: 12-14-28, Dalavai Vari Street, Islampet, Vijayawada-520 001, A.P. State that in all my Educational Records, My Father's and Mother's names are wrongly mentioned as **MOHAMMAD SHAH NAWAZ and SHAGUFTHA BANU.** My Father's and Mother's Correct Names are **MOHAMMAD SHANAWAZ and SHAGUFTA BANU.**

దశదిశలా.. తెలుగు వెలుగు

మైలవరం గిరిజన పాఠశాలలో రామమూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తూ...

లకిరెడ్డి హనిమిరెడ్డి డిగ్రీ కళాశాలలో..

పెనుగొలను జడ్పీ ఉన్నత పాఠశాలలో..

గంగినేనిపాలెంలో బహుమతులు అందుకున్న విజేతలు

తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి జయంతిని తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. - న్యూస్‌టుడే, బృందం

కూనపరాజుపర్వలో ఉపాధ్యాయులు, అతిథులు

రెడ్డిగూడెంలో..

తిరువూరు ఆర్డీవో కార్యాలయంలో..

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

మైలవరంలో మేజర్ ధ్యాన్‌చంద్‌కు నివాళులర్పిస్తున్న అప్పారావు

జి.కొండూరులో విజేతలకు బహుమతులు ప్రదానం

తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. - న్యూస్‌టుడే, బృందం

తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

సర్వసభ్య సమావేశం

తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలైన రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీరు తదితరాలు కల్పించాలని సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

స్పందించారు.. చక్కదిద్దారు

పాల్తియా తండాలో పూడిక తీస్తున్న సిబ్బంది

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : గిరిజన తండాలపై నిర్లక్ష్యమేలా? శీర్షికన 'ఈనాడు'లో గురువారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పాల్తియా, మిర్యా, సోమ్లా తండాల్లో శనివారం పంచాయతీ సిబ్బందితో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త, డ్రెయిన్లలో పూడిక తీయించి, బ్లీచింగ్ చల్లించారు. వీధి దీపాలు లేని చోట కొత్తవి వేయించారు.

ఉత్సాహంగా ఫుట్‌బాల్ పోటీలు

ఆటగాళ్లతో జయప్రకాష్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు

మైలవరం(జి.కొండూరు) : ఏపీ ఎఫ్ఏ ఆధ్వర్యంలో మైలవరంలోని లకిరెడ్డి హనిమిరెడ్డి ఆట స్థలంలో రాధిక చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో జరుగుతున్న సీనియర్ పురుషుల రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలు రెండో రోజు ఉత్కంఠ భరితంగా సాగాయి. శనివారం 11 లీగ్ మ్యాచ్‌లు పూర్తయ్యాయి. క్వార్టర్ ఫైనల్- 1లో ఈస్ట్ గోదావరి టైబ్రేకర్‌తో 5- 4తో శ్రీకాకుళంపై, క్వార్టర్ ఫైనల్- 2లో తిరుపతి 1-0తో నెల్లూరుపై గెలిచి సెమీస్‌కు దూసుకెళ్లాయి. పోటీలకు ఎల్‌బిఆర్‌సీఈ కో- ఛైర్మన్ జయప్రకాష్‌రెడ్డి, ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు లంకా లితీష్ హాజరై క్రీడాకారులను అభినందించారు.

ఆటో ఢీకొని ఒకరి దుర్మరణం

జి.కొండూరు: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. చెవుటూరు గ్రామానికి చెందిన గుంజా కొండలరావు(52) శుక్రవారం రాత్రి తన ద్విచక్ర వాహనంపై మైలవరం నుంచి చెవుటూరు వస్తున్నారు. గ్రామ శివారులోకి రాగానే వెనుక నుంచి అతివేగంతో వచ్చిన గుర్తు తెలియని ఆటో అదుపుతప్పి అతని వాహనాన్ని ఢీకొని ఆగకుండా వెళ్లిపోయింది. కొండలరావు రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయమైంది. అదే మార్గంలో వస్తున్న వారు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. 108లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో చనిపోయాడు. మృతుని కుమారుడు రాజేష్ ఫిర్యాదు మేరకు ఎస్సై సతీష్‌కుమార్ శనివారం కేసు నమోదు చేశారు. ఢీకొన్న ఆటో కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

మద్యం మత్తులో యువకుల రచ్చ

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : మద్యం మత్తులో ఓ వ్యక్తిపై దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పశ్చిమ ఇబ్రహీంపట్నంలోని ఒక బార్ వద్ద శుక్రవారం రాత్రి కొందరు యువకులు అధికంగా మద్యం తాగారు. ఆ తర్వాత వారిలో కొందరు ఒక వ్యక్తిపై వివాదానికి దిగి, తీవ్రంగా దాడి చేశారు. ఆ సంఘటనలో బాధితుడు సమీపంలోని మురుగు కాలువలో పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి వచ్చి కాలువలోని వ్యక్తిని బయటకు తీశారు. మత్తు దిగాక శుభ్రం చేసుకొని స్టేషన్‌కు రావాలని చెప్పారు. అయితే ఆ వ్యక్తి శనివారం స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేయకపోవడం గమనార్హం. ఈ వివాదంపై సంబంధిత వ్యక్తుల గురించి ఆరా తీస్తున్నామని ఎస్సై రాజు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జి.కొండూరు: అప్పుల బాధ తాళలేక పురుగు మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారు. కుంటముక్కలకు చెందిన రావూరి సునీల్(43) భార్య కోటేశ్వరమ్మతో కలిసి జి.కొండూరు జగనన్న కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. కుంటముక్కలలో ఉన్న తన సొంత ఇంటికి అప్పుల వారు నోటీసులు అంటించడంతో మనస్తాపానికి గురయ్యారు. ఈ విషయమై గురువారం సాయంత్రం భార్యతో గొడవ పడడంతో ఆమె పుట్టింటికి వెళ్లారు. దీంతో సునీల్ అదే రోజు రాత్రి పురుగు మందు తాగి విషయాన్ని ఫోన్ ద్వారా భార్యకు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం చెందారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు జి.కొండూరు ఎస్సై సతీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆంగ్లం నేర్చుకుంటే ఉపాధి అవకాశాలు మెండు

ఎ.కొండూరులో మాట్లాడుతున్న ఎంఈవో కేశవరావు

పుట్రేల క్లస్టర్ సమావేశంలో ఉపాధ్యాయులు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : ప్రతి విద్యార్థికి ఆంగ్లంపై ఆసక్తి పెరిగేలా బోధించాలని ఎంఈవో ఈ.ఎల్.సీ కేశవరావు అన్నారు. శనివారం ఎ.కొండూరులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సముదాయ సమావేశంలో(కాంప్లెక్స్) ఆయన మాట్లాడారు. మాతృ భాషతో పాటు ఆంగ్లం కూడా నేర్చుకుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని చెప్పారు. క్లస్టర్ కాంప్లెక్స్ ఛైర్మన్ డి.జె.యం.డి ప్రసాదరావు, రిసోర్స్‌పర్సన్లు యం.రాంప్రదీప్, ఎ.పుల్లారెడ్డి పాల్గొన్నారు.

విస్సన్నపేట(గంపలగూడెం), న్యూస్‌టుడే : విస్సన్నపేట జడ్పీలో ఎస్ఏలకు, పుట్రేల జడ్పీలో ఎస్జీటీలకు శనివారం నిర్వహించిన క్లస్టర్ సమావేశాల్లో ఎంఈవో ఇ.సుధాకర్ పాల్గొని మాట్లాడారు. గంపలగూడెం మండలం పెనుగొలను జడ్పీలో ఎస్జీటీలకు క్లస్టర్ సమావేశం నిర్వహించినట్లు హెచ్ఎం దుర్గాప్రసాద్ తెలిపారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

శ్రద్ధాంజలి

శ్రీమతి సామినేని సుశీల గారు

మరణం: 16-08-2026

ప్రేమకు ప్రతిరూపంగా.. ధైర్యానికి నిలువుటద్దంగా.. మా వెన్నుతట్టి నడిపించిన మీరు భౌతికంగా దూరమైనా మా హృదయాల్లో ఎప్పటికీ నిలిచే ఉంటారు.

భర్త: సామినేని కోటేశ్వరరావు

తల్లిదండ్రులు: ముక్కపాటి గోపయ్య (లేటు) - భాగ్యమ్మ

కుమారులు: సామినేని హరిప్రసాద్ కోడలు: పద్మశ్రీ

సామినేని క్రాంతికుమార్ --

మనుమడు: యశ్విన్ కృష్ణప్రసాద్ మనుమరాలు: మౌనీష

పెద్దకర్మ: ది. 30-08-2026 ఆదివారం పశ్చిమ ఇబ్రహీంపట్నం, వెటర్నరీ హాస్పిటల్ రోడ్ శ్రీ సాయి బాలాజీ టవర్స్‌లోని మా స్వగృహము నందు జరుగును.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

విద్యాధరపురం: ట్రాన్స్ ఫార్మర్లు, లైన్ల మరమ్మతుల నిమిత్తం 33/11కేవీ కబేళా ఉపకేంద్రం పరిధిలో ఉదయం 8.30 నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీసీపీడీసీఎల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజినీర్ కె.వై. కొండలరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కబేళా సెంటరు, ఇండస్ట్రియల్ ఏరియా బ్రహ్మయ్య కాలనీ, చర్చిరోడ్డు, నాగసాయిబాబా మందిరం, గంగరాజు క్వారీ, సీవీఆర్ ఫ్లైఓవర్ పైవంతెన ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

రెవెన్యూ సమస్యలపై రేపు ఫోన్ ఇన్

షేక్.ఇస్మాయిల్ (పశ్చిమ తహసీల్దారు)

ఈనాడు మీతోడు

పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఇళ్ల పట్టాల సమస్య ఎక్కువగా ఉంటుంది. అలాగే ధ్రువీకరణపత్రాలు, సర్వేలో సమస్యలను ప్రజలు ఎదుర్కొంటుంటారు. ఆ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని పశ్చిమ తహసీల్దారు షేక్.ఇస్మాయిల్ కోరుతున్నారు. అందుకు 'ఈనాడు' తన వంతు బాధ్యతగా పశ్చిమ తహసీల్దారుతో ఫోన్ ఇన్‌ను సోమవారం నిర్వహిస్తుంది. ప్రజలు ఆయనతో ఫోన్‌లో మాట్లాడి వారి సమస్యలు తెలియజేయొచ్చు. -న్యూస్‌టుడే, భవానీపురం

తేదీ : 31-08-2026 సోమవారం ఉదయం 10.30- 11.30 గంటల వరకు..

ఫోన్ నంబరు: 80085 74638

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

? కొత్తపేట బ్రహ్మంగారి మఠం ఆవరణలో కుక్కల బెడద అధికంగా ఉంది. **-సాయికుమార్, స్థానికుడు** ✔ వాటిని సిబ్బందితో పట్టించేందుకు చర్యలు తీసుకుంటాం. **-హరీష్, అసిస్టెంట్ వెటర్నరీ విభాగం అధికారి** ? కొత్తపేట విజయ బేకరీ ప్రాంతంలో రోడ్లపై చెత్త వేస్తున్నారు. **- దుర్గారావు, స్థానికుడు** ✔ సిబ్బందితో చెత్తను తరలించేందుకు చర్యలు తీసుకుంటాం. **- అన్నపూర్ణ, ఏఎంవోహెచ్, సర్కిల్-I**

స్పందన: ✦ కొత్తపేట శ్రీనివాస్‌మహల్ థియేటర్ వెనుక కొండ ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనిపై శనివారం వార్త ప్రచురితమైంది. స్పందించిన వెటర్నరీ విభాగం అధికారులు వాటిని సిబ్బందితో పట్టించారు. ✦ అర్జునవీధి వాటర్ ట్యాంక్ వద్ద కొంత మంది యువకులు రాత్రి వేళ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనిపై శనివారం వార్త ప్రచురితమైంది. స్పందించిన 1వ పట్టణ పోలీసులు ఆ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేశారు. – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

సెల్లారు.. సమస్యల వలయం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:

★ కేఆర్ మార్కెట్ పార్కింగ్ వ్యవస్థ అస్తవ్యస్తం
★ చిన్నపాటి వర్షపు జల్లుకే జలమయం

కాళేశ్వరరావు మార్కెట్ సెల్లారులో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. నిత్యం వేలాది మంది వాహనాలు నిలిపే సెల్లారులో డ్రెయిన్లు సరిగా లేకపోవడంతో వర్షపు నీటితోపాటు మురుగు నీరు కూడా చేరుతోంది. కొన్ని చోట్ల పైపులు పగిలిపోయాయి. ట్యూబ్‌లైట్లు సరిగా వెలగక పోవడంతో పగలు కూడా అంధకారం నెలకొంటుంది. కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్‌లో వాహనాలు నిలిపేందుకు స్థలం లేకపోవడంతో పాతబస్తీలో షాపింగ్‌కు వచ్చేవారు, వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సు దుకాణాల యజమానులు, గుమస్తాలు, కాళేశ్వరరావు మార్కెట్‌కు వచ్చే కొనుగోలుదారులు తమ వాహనాలను ఇక్కడ నిలిపి వెళతారు. మురుగు నీరు సెల్లారు లోపలికి చేరుతుండడం, కొన్ని చోట్ల పైపులు పగిలి పోవడంతో వాహనదారుల అవస్థ వర్ణనాతీతం.

రోడ్డు మీద పార్క్ చేస్తే రుసుము..

రోడ్డు మీద నిలిపిన వాహనాలకు ట్రాఫిక్ పోలీసులు లాక్ చేసి పెద్ద మొత్తంలో జరిమానా విధిస్తున్నారు. సెల్లారులో వాహనాలు పార్కింగ్ చేసేందుకు అనువైన సౌకర్యం లేకపోవడంతో పాతబస్తీ వాసులతోపాటు దూరప్రాంతాల నుంచి వ్యాపార, ఉద్యోగ అవసరాల నిమిత్తం కార్లలో వచ్చిన వారు సెల్లారులోకి రావడానికి ప్రవేశ ద్వారం వద్ద పగిలి పోయిన డ్రెయిన్ ఇబ్బందులకు గురిచేస్తోంది. సెల్లారు సరిగా లేకుండా పార్కింగ్ రుసుము వసూలు చేయడంతో నిర్వాహకులతో వాహన యజమానులు వాగ్వాదానికి దిగుతున్నారు.

పేరుకుపోయిన మురుగు

సమస్యలపై దృష్టి సారిస్తాం: నగరపాలక సంస్థ సర్కిల్ వన్ ఈఈ శ్రీనివాసరావు

కాళేశ్వరరావు మార్కెట్ సెల్లార్ దుస్థితిపై నగరపాలక సంస్థ సర్కిల్ వన్ ఈఈ శ్రీనివాసరావును సంప్రదించగా క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించి డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామని తెలిపారు. లైటింగ్ ఏర్పాటునకు చర్యలు తీసుకుంటామన్నారు. పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా శానిటేషన్ సిబ్బంది చర్యలు తీసుకుంటారని తెలిపారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత ఉమామహేశ్వరరావుకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న సూపరింటెండెంట్ చందు శ్రీనివాస్

దాత కూనపరెడ్డి తేజస్వంత్ దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న వేదపండితుడు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు దాతలు రూ.2,01,116 విరాళాన్ని శనివారం అందజేశారు. విజయవాడ పటమటకు చెందిన దాత ఎస్.ఉమామహేశ్వరరావు రూ.1,01,116, హైదరాబాద్ కూకట్‌పల్లి నివాసి కూనపరెడ్డి తేజస్వంత్ దంపతులు రూ.1లక్ష విరాళాలను వేర్వేరుగా అందజేశారు. దాతల కుటుంబాలకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. దేవస్థానం సూపరింటెండెంట్ చందు శ్రీనివాస్, వేద పండితుడు వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

ప్రజలకు అండగా ప్రభుత్వం

ఎల్ఓసీ పత్రం అందిస్తున్న రాంబాబు, నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెదేపా 43వ డివిజన్ అధ్యక్షుడు మోరబోయిన రాంబాబు పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి చికిత్స నిమిత్తం పశ్చిమ శాసనసభ్యుడు సుజనాచౌదరి సహకారంతో ఎల్ఓసీ పత్రం మంజూరైంది. 43వ డివిజన్ ఊర్మిళానగర్‌లో నివాసం ఉండే సముద్రాల నాగమమహాలక్ష్మి బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. ఆమెకు చికిత్స నిమిత్తం రూ.6లక్షల ఎల్ఓసీని ప్రభుత్వం మంజూరు చేసింది. పైజర్‌పేటకు చెందిన సక్కుర్తి సునీత(39) రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆమెకు చికిత్స నిమిత్తం రూ.4.77లక్షల ఎల్ఓసీ మంజూరైంది. కేదారేశ్వరపేటలో ఉంటున్న పి.శ్రీకాంత్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. అతడికి చికిత్స నిమిత్తం రూ.8.25లక్షల ఎల్ఓసీని ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ పత్రాలను భవానీపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం అందజేశారు. కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, విజయేశ్వరస్వామి ఆలయం ఛైర్మన్ సీతామహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన భక్తి రంజని

కార్యక్రమంలో అనురాధ బృందం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై ధర్మపథం కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన భక్తి రంజని కార్యక్రమం భక్తులను అలరించింది. వై. అనురాధ బృందం ఆలపించిన భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. 'అదివో అల్లదివో శ్రీహరి వాసము, చక్కనితల్లి దుర్గమ్మ, పిడికిట తలంబ్రాల పెండ్లి కూతురు' వంటి గీతాలను గాయనీ మణులు భూమిక, రిషితలు ఆలపించారు. వాయిద్య సహకారాన్ని హర్షవర్ధన్, జగన్మోహిని అందించారు.

సెప్టెంబరు 4న సామూహిక ఉచిత వరలక్ష్మీ వ్రతాలు

ఇంద్రకీలాద్రిపై శ్రావణమాసాన్ని పురస్కరించుకొని సెప్టెంబరు 4న ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని రెండు విడతలుగా నిర్వహిస్తున్నట్లు దుర్గగుడి ఈవో శీనానాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. రుసుము రూ.1500 చెల్లించిన భక్తులకు ఉదయం 7 నుంచి 9గంటల వరకు, తెల్లరేషను కార్డు ద్వారా ఉచిత వ్రతానికి దరఖాస్తు చేసుకున్న వారికి ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతానికి దరఖాస్తు ఫారాలను ఈనెల 31న ఇస్తారని వాటిని పూర్తి చేసి సెప్టెంబరు 2లోపు అర్జున వీధిలోని సెంట్రల్ ఇన్‌ఫర్మేషన్ సెంటరులో సమర్పించాలని కోరారు.

పాల్గొన్న మహిళలు

వైభవంగా సప్త శనివార వ్రతం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాతబస్తీ బ్రాహ్మణ వీధిలోని వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో సప్త శనివార వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శ్రీదేవీ, భూదేవీ సమేత వేంకటేశ్వరస్వామి వారి విగ్రహాల వద్ద మహిళలు కలశస్థాపన చేసి ప్రత్యేక పూజ చేశారు. ఏడు శనివారాలు నిర్వహించే ఈ వ్రతంలో పాల్గొనేవారు స్వయంగా పూజాద్రవ్యాలు తీసుకొని ఆలయ ప్రాంగణానికి రావాలని సూచించారు. ఆలయ ప్రధానార్చకులు శ్రీరామ చంద్రమూర్తి పర్యవేక్షణలో వ్రతానికి సంబంధించిన పూజా కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో సన్యాసిరావు పాల్గొన్నారు.

భక్తితో పవిత్రోత్సవాలు

పూర్ణాహుతి నిర్వహిస్తున్న రుత్వికులతో పాలకమండలి ఛైర్మన్, ఈవో దంపతులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: మూడు రోజులుగా ఇంద్రకీలాద్రిపై పాత యాగశాలలో నిర్వహిస్తున్న శ్రీపరాభవనామ సంవత్సర పవిత్రోత్సవాలు పూర్ణాహుతి క్రతువుతో శనివారం ముగిశాయి. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛరణల మధ్య పూజాద్రవ్యాలు ఉంచిన పట్టు చీరను మూటగా కట్టి మూడు సార్లు హోమగుండం చుట్టూ ప్రదక్షిణ చేశారు. తర్వాత హోమగుండంలో అగ్నిదేవుడికి రుత్వికులు సమర్పించారు. అనంతరం యాగశాలలో పూజించిన పవిత్ర జలాలతో దేవతామూర్తులను, ఆలయప్రాంగణాన్ని సంప్రోక్షణ చేశారు. తెలిసీ తెలియక జరిగే దోషాల నివారణార్థం, లోక కల్యాణార్థం పవిత్రోత్సవాలను ఆనవాయితీ ప్రకారం నిర్వహిస్తున్నట్లు స్థానాచార్య శివప్రసాద శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ దంపతులు, వైదిక కమిటీ సభ్యులు కోట ప్రసాద్, శ్రీధర్ శర్మ, ఉపప్రధానార్చకులు శంకర శాండిల్య, కోట రవికుమార్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

వృద్ధురాలిని పరీక్షిస్తున్న వైద్యురాలు

కేదారేశ్వరపేట, న్యూస్‌టుడే: సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక లక్ష్మణ్‌దత్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ప్రముఖ వైద్యులు పాల్గొని రక్తపోటు, మధుమేహం, ఈసీజీ, 2డీ ఎకో, ఎక్స్‌రే, వివిధ రక్తపరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీవీఆర్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి, ప్రభుత్వ డెంటల్ ఆస్పత్రి, శంకర నేత్ర ఆస్పత్రి వైద్యులు, సుజనా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నడిరోడ్డుపై శిథిలాలు.. ప్రజలకు ఇక్కట్లు

మెట్ల శిథిలాలు రోడ్డుపై పడేయడంతో చోదకులకు, పాదచారులకు ఇక్కట్లు తప్పడం లేదు. రాత్రిళ్లు సమస్య మరింత జఠిలం అవుతుందని స్థానికులు చెబుతున్నారు. 48వ డివిజన్ పెదమస్తాన్‌వీధిలో కొండప్రాంతవాసుల సౌకర్యార్థం మెట్ల మార్గంలో ర్యాంపు నిర్మించేందుకు ప్రధాన రహదారి నుంచి అడ్డరోడ్డు వరకు మెట్లు పగలగొట్టారు. ర్యాంపుల నిర్మాణం పూర్తయ్యింది. శిథిలాలను మాత్రం నెల రోజులుగా అక్కడే వదిలేశారు. సంబంధిత అధికారులు వాటిని తొలగించి ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చిట్టినగర్

కృష్ణానదిలో మహిళ మృతదేహం..

భవానీపురం, న్యూస్‌టుడే: కృష్ణానదిలో గుర్తు తెలియని మహిళ(55) మృతదేహం స్థానికంగా కలకలం రేపింది. విద్యాధరపురంలోని పిండాల ఘాట్ వద్ద మహిళ మృతదేహం ఉన్నట్లుగా స్థానికులు గుర్తించి భవానీపురం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘాట్ వద్దకు వచ్చి మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకువచ్చి శవపంచనామా నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహిళ ఎవరనే విషయమై పోలీసులు విచారణ చేస్తున్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భర్త వేధిస్తున్నాడని కేసు

భవానీపురం, న్యూస్‌టుడే: తన భర్త శివకుమార్ వేధిస్తున్నాడని భార్య లక్ష్మి భవానీపురం పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. శివకుమార్, లక్ష్మికి మూడేళ్ల కిందట వివాహమైంది. గొల్లపూడి కోయపేటలో ఈ దంపతులు నివాసం ఉంటున్నారు. శివకుమార్‌కు అంతకు ముందు కావ్య అనే మహిళతో వివాహమైంది. ఆమెతో విడాకుల తర్వాత లక్ష్మిని వివాహం చేసుకున్నాడు. విడాకులు ఇచ్చినప్పటికీ ఆమె ఫొటోను వాట్సప్ స్టేటస్‌లో పెడుతున్నాడు. అలాగే లక్ష్మిని శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడు. దీంతో లక్ష్మి ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డబ్బులు తిరిగివ్వడం లేదని ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని వృద్ధుడు భవానీపురం పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. భవానీపురంలో కె.వెంకయ్య(85) నివాసం ఉంటున్నారు. ఆరేళ్ల క్రితం బంధువైన శ్రీనివాసరావు వృద్ధుడి వద్ద రూ. 1.60 లక్షలను తీసుకుని ఇవ్వడం లేదు. దీంతో వెంకయ్య భవానీపురం పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం

కృష్ణలంక, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని కృష్ణలంక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు బస్ స్టేషన్ ఇన్‌గేట్ వద్ద శనివారం ఉదయం 30- 40 ఏళ్ల మధ్యవయస్కుడి మృతదేహం ఉందన్న సమాచారంతో ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి వ్యక్తి ఎవరైందీ, ఏప్రాంతానికి చెందిందీ తదితర వివరాలు లభించలేదన్నారు. మృతుడి శరీరంపై నలుపు రంగు టీషర్టు, సిమెంటు రంగు ట్రాక్ ప్యాంట్ ఉన్నట్లు తెలిపారు. కుడి మోచేతి మీద, మోచేతి కింద పచ్చబొట్లు ఉన్నాయని.. మృతుడి వద్ద సిద్ధార్థ కళాశాల నుంచి కాళేశ్వరరావు మార్కెట్ వద్దకు వెళ్లిన బస్ టికెట్ ఉన్నట్లు వివరించారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు.

నూతన ఓటర్లుగా నమోదుకు అవకాశం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పద్దెనిమిది సంవత్సరాలు దాటిన యువత ఓటర్లుగా పేర్లను నమోదు చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరంలోని రాధానగర్ సామాజిక భవనంలోని పోలింగ్ కేంద్రాన్ని కమిషనర్ శనివారం సందర్శించారు. ధ్యానచంద్ర మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాలు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని, ఓటరు కార్డుల్లో ఉన్న తప్పులను సరిచేసుకోవాలని వెల్లడించారు. అర్హత కలిగిన ఓటర్లు వారి పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ✦ బందరు రోడ్డు, పంట కాలువ రోడ్డు, ఆటో నగర్, పటమట ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పోస్టర్ల కోసం ఏర్పాటు చేసిన గోడను పరిశీలించారు. ఆ గోడపైనే పోస్టర్లను అంటించాలని పేర్కొన్నారు. ఆటోనగర్‌లోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి తరలించారని తెలిపారు. పటమటలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. జోనల్ కమిషనర్ కె.షమ్మీ, సీఎంహెచ్‌వో గోపాలనాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాధానగర్‌లోని బీఎల్వో కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్ ధ్యానచంద్ర

పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న నాయకులు

హరికృష్ణకు ఘన నివాళి

విజయవాడ వన్‌టౌన్: తెదేపా నేత, మాజీ మంత్రి నందమూరి హరికృష్ణ వర్ధంతి కార్యక్రమాన్ని 56వ డివిజన్ పాతరాజరాజేశ్వరీపేటలో తెదేపా కార్యాలయంలో శనివారం నిర్వహించారు. స్థానిక తెదేపా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధనేకుల వెంకటహరికృష్ణ మాట్లాడుతూ.. నందమూరి హరికృష్ణ తెదేపా బలోపేతానికి, ప్రజాసేవకు విశేష కృషి చేశారని గుర్తు చేశారు. కార్మికశాఖ మంత్రిగా ఉన్న సమయంలో మహిళలకు ప్రాధాన్యం కల్పించి మహిళా కండక్టర్లుగా అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. తెదేపా డివిజన్ అధ్యక్షుడు గొలగాని శివ, శ్యాంసుందర్, బొందిలి తిలక్, రామ్‌సింగ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషకు ప్రత్యేక స్థానం

రామమూర్తి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: తెలుగు భాషకు ప్రపంచంలో విశిష్టమైన స్థానం ఉందని భాజపా రాష్ట్ర కార్యాలయ బాధ్యులు ఉప్పలపాటి శ్రీనివాసరాజు పేర్కొన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని భాజపా రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. తెలుగు భాషాభివృద్ధికి గిడుగు వెంకటరామమూర్తి విశేష సేవలు అందించారని తెలిపారు. మాతృభాషను కాపాడుకోవడానికి, సాంకేతిక రంగంలో విస్తృతంగా వినియోగించుకునేందుకు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గిడుగు రామమూర్తి చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్.బాజీ, మీడియా బాధ్యుడు కిలారు దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని భాషల్లోకీ మాతృభాష అతి మధురం

బహుమతులు అందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు, కేబీఎన్ ఆంధ్ర ఉపన్యాసకులు తదితరులు

విద్యాధరపురం: అన్ని భాషల్లోకీ మాతృభాష తెలుగు అతి మధురం అని కేబీఎన్ కళాశాల ఆంధ్ర ఉపన్యాసకులు డాక్టర్ జె.వి.చలపతిరావు అన్నారు. తెలుగు భాషా దినోత్సవం, గిడుగు రామమూర్తి పంతులు జన్మదినాన్ని పురస్కరించుకొని లేబరుకాలనీలోని జి.ఎన్.ఆర్.మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో విద్యార్థులకు పద్యపఠనం, తెలుగువెలుగుల చిత్రపటాల ప్రదర్శన, తెలుగుభాష విశిష్టతపై సందేశాలు వివరించడం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ.. దేశ భాషలందు తెలుగు లెస్స అన్న నానుడి మరచి పరభాష ఆంగ్లంపై మోజు పెంచుకొని మాతృభాషను విస్మరించడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా పోటీల్లో విజేతలకు పుస్తక బహుమతులను నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులు గణేష్, జమీల భాను, అరుణకుమారి, ఉదయకిరణ్ పాల్గొన్నారు.

రోమాంచకం చిత్రబృందం సందడి

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: నగరంలో రోమాంచకం చిత్ర బృందం శనివారం సందడి చేసింది. ప్రచారంలో భాగంగా నగరానికి వచ్చిన వారు ఎంజీ రోడ్డులోని ఓ హోటల్‌లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. హీరో సుమంత్ ప్రభాస్ మాట్లాడుతూ సినిమా చాలా క్యూట్, లైట్ హార్టెడ్ వైబ్స్‌తో కుటుంబమంతా కలిసి చూసేలా ఉంటుందని తెలిపారు. హీరోయిన్ అనంతిక సనిల్‌కుమార్ మాట్లాడుతూ ఈ చిత్రంలో తనది ఎంతో డిఫరెంట్ క్యారెక్టర్ అని, అందరికీ కచ్చితంగా నచ్చుతుందన్నారు. సమావేశంలో దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి, నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా తదితరులు పాల్గొన్నారు.

పల్లా సూర్యారావు కుటుంబానికి పరామర్శ

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: సీపీఐ సీనియర్ నాయకుడు, విజయవాడ సీపీఐ మాజీ కార్పొరేటర్ పల్లా సూర్యారావు కుటుంబ సభ్యులను పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ శనివారం పరామర్శించారు. కొత్తపేటలోని సూర్యారావు నివాసానికి శనివారం వెళ్లిన ఆయన.. పల్లాసూర్యారావు సతీమణి దుర్గాంబ, కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యం కోల్పోకుండా ఉండాలని సూచించారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడిగా, భవన నిర్మాణ రంగ కార్యదర్శిగా సూర్యారావు అందించిన సేవలను శ్రీధర్ స్మరించుకున్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సూర్యారావు కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

సినిమాలు

హై. చిరంజీవి: ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణకాంప్లెక్స్(గవర్నర్‌పేట), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు) **టాక్సిక్(తెలుగు):** జీ-3(రాజ్, యువరాజ్), శైలజ, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు) **ఇరుముడి, హుషార్‌పిట్టలు:** జీ-3(రాజ్, యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు) **ఫైట్ మహా:** అప్సర(గవర్నరుపేట) **రెడ్ బ్యాగ్:** జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), రామ్ సినిమాస్(గుణదల), పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ఏబీఆర్ సినిమాస్(కానూరు) **అమీర్ లోగ్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నరుపేట) రామ్ సినిమాస్(గుణదల), పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ఏబీఆర్ సినిమాస్(కానూరు)

– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

అవగాహన కల్పిస్తున్న ఎస్సై రవితేజ, సిబ్బంది

వృద్ధులే లక్ష్యంగా సైబర్ మోసాలు

భవానీపురం, న్యూస్‌టుడే: సైబర్‌నేరాలపై అవగాహన పెంచుకుంటే వాటికి అడ్డుకట్ట వేయవచ్చని భవానీపురం స్టేషన్ ఎస్సై రవితేజ పేర్కొన్నారు. సైబర్ నేరాలపై భవానీపురం పోలీసులు గొల్లపూడిలో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. కొందరు విశ్రాంత ఉద్యోగులు, వృద్ధులే లక్ష్యంగా మోసాలకు పాల్పడుతున్నారని వెల్లడించారు. ముద్రారుణాలు, ఆర్టీవో చలానాలు, ఏపీకే ఫైల్స్ పంపించడం, ఇలా.. వివిధ రకాలుగా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమీపంలోని పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. కరపత్రాలను అందజేశారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు

హోటళ్ల నిర్వాహకులకు సూచనలు ఇస్తున్న అధికారులు

భవానీపురం: హోటళ్ల నిర్వాహకులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని సహాయ వైద్య అధికారి అన్నపూర్ణ పేర్కొన్నారు. భవానీపురం, విద్యాధరపురం ప్రాంతాల్లోని పలు హోటళ్లు, టిఫిన్ సెంటర్లను నగరపాలక సంస్థ అధికారులు శనివారం పరిశీలించారు. ఈ ప్రాంతంలోని తిరుమల రెస్టారెంట్, బాలాజీ హోటల్, పాండు హోటల్, గుప్తా టిఫిన్ సెంటర్, తదితర హోటళ్లను తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ అపరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహిస్తున్న హోటళ్లకు రూ.4వేల జరిమానా విధించారు. ఏడు రోజుల్లో లోపాలను సరిదిద్దుకోవాలని, లేకపోతే ట్రేడ్ లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆహార పదార్థాలపై మూతలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. శానిటరీ సూపర్‌వైజర్ ఎస్.వి.ఎస్.శ్రీధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఆర్థిక అంశాలపై అవగాహన పెంచుకోండి

గుంటుపల్లి (ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే : మహిళలు వ్యాపారాలను ప్రారంభించి, వాటిని లాభాల దిశలో నిర్వహించేందుకు అవసరమైన ఆర్థిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. గుంటుపల్లి రైజ్ కేంద్రంలో శనివారం ఫిక్కీ ఎఫ్ఎల్‌వో విజయవాడ ఛాప్టర్ సహకారంతో స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలకు నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత శిక్షణను ఆయన ప్రారంభించి మాట్లాడారు.

దాడి సత్యవతికి ఘన నివాళి

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ దాడి అప్పారావు సతీమణి దాడి సత్యవతి తొలి వర్ధంతి కార్యక్రమం శనివారం కొత్తపేటలోని వారి నివాసంలో జరిగింది. పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు, కూటమి నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నాయకులు మహాదేవు అప్పాజీ, మరుపిళ్ల రాజేష్, అత్తులూరి పెదబాబు, జాతీయ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

STOCK MARKETలో
డబ్బులు సంపాదించడం ఎలా?
తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించడం ఎలా?
SEND "HI" 630 323 5744 for Free Pass
FREE SEMINAR AUGUST 30th SUNDAY 11 am, 3 pm, 7 pm
ILAPURAM CONVENTION CENTRE HANUMANPET, VIJAYAWADA
KRISHNA KAILAS 703 280 4888 703 280 5888

(c) eenadu

విజయవాడ మధ్య

సీఎం సహాయ నిధితో భరోసా

రోహిణికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: 23వ డివిజన్‌కు చెందిన రోహిణి సర్జరీ చేయించుకోగా ఆమెకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.84,335 మంజూరు అయ్యింది. చెక్కును సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆమెకు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసాగా నిలుస్తోందని తెలిపారు. తెదేపా మాజీ ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి, గంటా కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

పాయకాపురం-90631 44761, అజిత్‌సింగ్‌నగర్-96035 55856

స్పందన: రాధానగర్ ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా వెటర్నరీ అధికారుల దృష్టికి తీసుకురాగా వారు స్పందించి సిబ్బందితో కుక్కను పట్టించారు.

✔ పైపుల్ రోడ్డు ఆదిత్య డిగ్రీ కళాశాల రోడ్డులో యూజీడీ పొంగిపొర్లుతోందని స్థానికులు అధికారులకు తెలుపగా వారు స్పందించి పారిశుద్ధ్య కార్మికులను పంపి మురుగు తీయించారు. - **న్యూస్‌టుడే, పాయకాపురం**

కర్నాటి రామ్మోహనరావు స్కూలుకు పురస్కారం

డీఈవో చంద్రకళ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న సూర్యప్రభ, వెంకటరావు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శనివారం ఎన్టీఆర్ జిల్లా స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డులు అందించారు. సూర్యారావుపేటలోని కర్నాటి రామ్మోహనరావు స్కూలు జిల్లాలో 5వ స్థానం సాధించింది. జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ, విజయవాడ డివిజన్ ఉప విద్యాశాఖాధికారి సాంబశివరావు చేతుల మీదుగా ఈ అవార్డులను పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.సూర్యప్రభ, ఫిజికల్ డైరెక్టర్ జలసూత్రం వెంకటరావులకు శాలువా కప్పి, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందించారు.

ఆకట్టుకున్న పౌరాణిక నాటక ప్రదర్శనలు

పాయకాపురం: కండ్రిక సమీపంలోని జైసంతోషిమాత ఆలయ వార్షికోత్సవాల సందర్భంగా ఏపీ సృజనాత్మక సమితి, భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జైసంతోషిమాత కళా నాట్యమండలి వారు పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహించారు. శనివారం సాయంత్రం శ్రీరామాంజనేయ యుద్ధం, గయోపాఖ్యానం, సత్య హరిశ్చంద్ర నాటకాల్లోని ఘట్టాలను కళాకారులు చక్కగా ప్రదర్శించారు. శ్రీరాముడిగా వారవార శ్రీను, ఆంజనేయుడిగా ఎన్ఎన్ఆర్ ఏలూరు, శ్రీకృష్ణుడిగా నాగరాజు, అర్జునుడిగా త్రినాథనాయుడు, చంద్రమతిగా ప్రభావతి నటించారు. చింతలపూడి నాగేశ్వరరావు, మార్కాపురం రాములు వాయిద్య సహకారం అందించారు.

నగరంలో కల్యాణ కాంతులు

శుభ ముహూర్తాల తేదీలు
ఆగస్టు 30, 31, సెప్టెంబరు 3, 4, 5, 6, 7.

మండపాలకు డిమాండ్ ✪ కార్మికులకు చేతినిండా పని

గాంధీనగర్, న్యూస్‌టుడే

శ్రావణ మాసం శుభ కార్యాలయాలకు మంచి సమయం. వివాహాలతో పాటు గృహ ప్రవేశాలు, వ్యాపార సంస్థల ప్రారంభోత్సవాలకు ఇదే మంచి తరుణం కావడంతో అప్పుడే నగరంలో సందడి నెలకొంది. ముఖ్యంగా వివాహ బంధంలోకి అడుగు పెట్టడానికి యువతీ, యువకులు సమాయత్తమవుతున్నారు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో కల్యాణ మండపాలకు, పురోహితులకు మంచి డిమాండ్ ఏర్పడింది. ఇప్పటికే మధ్య నియోజవర్గంలో అన్ని కల్యాణ మండపాలు బుక్ అయ్యాయి.

3 నెలల క్రితమే బుకింగ్‌లు

ఈ సీజన్‌లో కార్మికులకు చేతి నిండా పని దొరికింది. పూల అలంకరణ, టెంట్లు, డెకరేషన్, విద్యుద్దీపాలంకరణ, మెహందీ, బ్యూటీషియన్లు, ఈవెంట్ సంస్థలకు గిరాకీ పెరిగింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్ద సంఖ్యలో కార్మికులకు ఉపాధి దొరికింది. అజిత్‌సింగ్‌నగర్, సత్యనారాయణపురం, ముత్యాలంపాడు, గాంధీనగర్, హనుమాన్‌పేటలోని కల్యాణ మండపాలు మూడు నెలల క్రితమే బుకింగ్‌లు పూర్తయ్యాయి. కల్యాణ మండపాల్లో సౌకర్యాలను బట్టి రూ. 2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ధర పలుకుతోంది.

కళకళలాడుతున్న రైల్వే కల్యాణ మండపం

అందుబాటు ధరలో..

పలు హోటళ్లలో ప్యాకేజీలతో కొంత వరకు తక్కువ ధరకే లభిస్తున్నాయి. ఇప్పటికీ చాలా హోటళ్లలో ఖాళీలు ఉన్నాయి. ఈ శ్రావణ మాసం మొత్తం దాదాపు అన్ని ప్రాంతాల్లో కలిపి సుమారు వెయ్యి వివాహాల వరకు జరిగే అవకాశం ఉంది. సత్యనారాయణపురం రైల్వే కమ్యూనిటీ హాల్‌తో పాటు నియోజకవర్గంలోని నగరపాలక సంస్థ కమ్యూనిటీ హాళ్లు బయటతో పోలిస్తే తక్కువ ధరకే లభిస్తున్నాయి. ఖాళీల వివరాలను ఆన్‌లైన్‌లో చూడొచ్చు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

మొక్క నాటి నీళ్లు పోస్తున్న సీపీ రాజశేఖరబాబు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: హరితాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, డీసీపీ సరిత తదితరులు మొక్కలు నాటారు. సీపీ మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, దీన్ని ఒక బాధ్యతగా తీసుకోవాలని పిలుపు ఇచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతగా పర్యావరణ పరిరక్షణలో పోలీసులు భాగస్వాములు కావాలని అధికారులకు సూచించారు. ఏఆర్ డీసీపీ బి.సత్యనారాయణ, ఏడీసీపీ ఎన్వీ రమణ, ఏసీపీ రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

'నాగాలమ్మతల్లి ధర్మచక్రం' పోస్టర్ ఆవిష్కరణ

కార్యక్రమంలో వెంకటరమణ, సురేష్‌బాబు, నారాయణరావు తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: సమాజానికి సందేశం అందిస్తూ ప్రజలను ఆలోజింపజేసే లక్ష్యంతో వీఆర్పీ క్రియేషన్స్ పతాకంపై 'నాగాలమ్మతల్లి ధర్మచక్రం' చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు దర్శక, నిర్మాత పసుపులేటి వెంకటరమణ తెలిపారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో చిత్ర పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ చిత్రం కేవలం వినోదం కోసం రూపొందించింది కాదని ప్రతి సన్నివేశం ప్రేక్షకులను ఆలోచింపజేసేలా ఉంటుందన్నారు. చిత్రంలోని ఆరు పాటలు ప్రత్యేక సందేశాలను అందిస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషి, పోరాట స్ఫూర్తిని ఈ చిత్రం ద్వారా చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత 30 ఏళ్లుగా చంద్రబాబును అభిమానిస్తూ నిస్వార్థంగా పని చేస్తున్నామని గతంలో ఆయనపై పలు పుస్తకాలను కూడా రచించినట్లు తెలిపారు. ఎన్నో సవాళ్లు, ఆటంకాలను ఎదుర్కొని రూపొందించిన ఈ చిత్రం తెదేపా కార్యకర్తలకు ప్రత్యేక కానుకగా నిలుస్తుందని చెప్పారు. కొండిశెట్టి సురేష్‌బాబు, గోళ్ల నారాయణరావు, హృదయరాజ్, ఎన్.ఎస్.నాయుడు, ఎం.వాసు, శ్రీనివాసరావు, ఖలీల్, భాను తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత డ్రైవింగ్‌తో రోడ్డు ప్రమాదాల నివారణ

డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సీఐ ప్రభాకర్

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: నగర పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు ఆదేశాల మేరకు వాంబే కాలనీలోని డంపింగ్ యార్డుకు నిత్యం వ్యర్థాలు తరలించే వాహనాల డ్రైవర్లకు అజిత్‌సింగ్‌నగర్ ట్రాఫిక్ సీఐ ప్రభాకర్ శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు, సురక్షిత డ్రైవింగ్ విధానాలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సీఐ వివరించారు. వాహనం నడుపుతూ చరవాణిలో మాట్లాడటం, మద్యం తాగి డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఇరుకైన వీధుల్లో వాహనాలను రివర్స్ చేసేటప్పుడు వెనుక వైపు వస్తున్న వాహనాలు, పాదచారులను గమనించి అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. ఎస్ఐ కృష్ణ, ట్రాఫిక్ సిబ్బంది, వీఎంసీ ఎక్సెల్ ప్లాంట్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

మధురానగర్, న్యూస్‌టుడే: నందమూరి హరికృష్ణ వర్ధంతిని పురస్కరించుకుని తెదేపా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పేదలు, యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. శనివారం ఉదయం ముత్యాలంపాడు, మధురానగర్ తదితర ప్రాంతాల్లో ఎస్సీ సెల్ నాయకురాలు చల్లగాలి కావ్యశ్రీ, ఎన్టీఆర్ జిల్లా తెదేపా నాయకుడు అనిల్‌కుమార్ తదితరులు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పలువురు యాచకులకు భోజనం ప్యాకెట్లు అందించారు.

వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదం

బహుమతులు అందుకున్న విద్యార్థులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: క్రీడలు విద్యార్థుల్లో శారీక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రమశిక్షణతో కూడిన సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని అజిత్‌సింగ్‌నగర్ సీఐ చంద్రశేఖర్ అన్నారు. ధ్యాన్‌చంద్ జయంతి పురస్కరించుకుని అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎంకే బేగ్ మున్సిపల్ పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో సీఐ ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాట్లాడారు. విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్ తదితర క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు సీఐ చంద్రశేఖర్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హుస్సేన్, పీడీ జి.కిషోర్, హవీల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆభరణాలతోనే ఆదరణ

ఔట్‌లెట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి భరత్

లబ్బీపేట (విజయవాడ సిటీ): ప్రముఖ ఆభరణాల సంస్థ 'ముకుంద జ్యువెలరీ' తన మొట్టమొదటి ఫ్యాక్టరీ ఔట్‌లెట్‌ను విజయవాడ ఎంజీ రోడ్డులోని పీవీఆర్ కాంప్లెక్స్ 'ది గోల్డ్ ఒయాసిస్' మొదటి అంతస్తులో శనివారం ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. వినియోగదారులకు నాణ్యమైన ఆభరణాలను అందుబాటు ధరల్లో అందిస్తూ సంస్థ వినియోగదారుల ఆదరణ, అభిమానాన్ని అందుకోవడం అభినందనీయమన్నారు. ముకుంద ఛైర్మన్ బత్తి నరసింహారెడ్డి, డైరెక్టర్‌లు నికితారెడ్డి, డి.కృష్ణ, ఎన్.బృందారెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల ఆధునిక అభిరుచులకు, సంప్రదాయ డిజైన్లకు అనుగుణంగా విభిన్న రకాల కలెక్షన్లను ప్రదర్శనకు ఉంచామన్నారు. షోరూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా కొనుగోలు చేసిన అన్ని రకాల ఆభరణాలపై సెప్టెంబర్ 6 వరకు తరుగు 6.99 శాతం మాత్రమే ఉంచినట్లు తెలిపారు.

నూతన ఓటర్లుగా నమోదుకు అవకాశం

రాధానగర్‌లోని బీఎల్వో కేంద్రాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పద్దెనిమిది సంవత్సరాలు దాటిన యువత ఓటర్లుగా పేర్లను నమోదు చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరంలోని రాధానగర్ సామాజిక భవనంలోని పోలింగ్ కేంద్రాన్ని కమిషనర్ శనివారం సందర్శించారు. ధ్యానచంద్ర మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాలు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని, ఓటరు కార్డుల్లో ఉన్న తప్పులను సరిచేసుకోవాలని వెల్లడించారు. అర్హత కలిగిన ఓటర్లు వారి పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

* బందరు రోడ్డు, పంట కాలువ రోడ్డు, ఆటో నగర్, పటమట ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పోస్టర్ల కోసం ఏర్పాటు చేసిన గోడను పరిశీలించారు. ఆ గోడపైనే పోస్టర్లను అంటించాలని పేర్కొన్నారు. ఆటోనగర్‌లోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి తరలించారని తెలిపారు. పటమటలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. జోనల్ కమిషనర్ కె.షమ్మీ, సీఎంహెచ్‌వో గోపాలనాయక్ తదితరులు పాల్గొన్నారు.

రోమాంచకం చిత్రబృందం సందడి

లబ్బీపేట(విజయవాడ సిటీ): నగరంలో రోమాంచకం చిత్ర బృందం శనివారం సందడి చేసింది. ప్రచారంలో భాగంగా ఎంజీ రోడ్డులోని ఓ హోటల్‌లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. హీరో సుమంత్ ప్రభాస్ మాట్లాడుతూ సినిమా చాలా క్యూట్, లైట్ హార్టెడ్ వైబ్స్‌తో కుటుంబమంతా కలిసి చూసేలా ఉంటుందని తెలిపారు. హీరోయిన్ అనంతిక సనిల్‌కుమార్ మాట్లాడుతూ ఈ చిత్రంలో తనది ఎంతో డిఫరెంట్ క్యారెక్టర్ అని, అందరికీ కచ్చితంగా నచ్చుతుందన్నారు. సమావేశంలో దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి, నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ఠాగూర్ గ్రంథాలయంలో గిడుగు నాగేశ్వరరావును సన్మానిస్తున్న రమాదేవి తదితరులు

రామ్మోహన గ్రంథాలయంలో శ్యామలానందప్రసాద్‌ను సత్కరిస్తున్న మధుమోహన్‌కృష్ణ, కోటేశ్వరరావు తదితరులు

సన్మానం అందుకున్న కళాకారులతో నిర్వాహకులు

గవర్నర్‌పేట, మధురానగర్, న్యూస్‌టుడే: గిడుగు వేంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా శనివారం నగరంలోని కళాశాలలు, గ్రంథాలయాల్లో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మహాత్మా గాంధీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో జరిగిన వేడుకల్లో గిడుగు రామమూర్తి పంతులు ముని మనవడు వేంకట నాగేశ్వరరావు, మనవరాలు సరస్వతిలను గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి ఘనంగా సన్మానించారు.

గాంధీనగర్, న్యూస్‌టుడే: మాతృభాషను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చిట్టూరి పాఠశాల ప్రత్యేకాధికారి డాక్టర్ కప్పగంతు రామకృష్ణ అన్నారు. శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక శారద కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. రామకృష్ణను సత్కరించారు.

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: వాడుక భాష తెలుగుకు వెలుగునిచ్చిన సూరీడు, భాషోద్యమ పిడుగు గిడుగు వేంకట రామమూర్తి పంతులని శాతవాహన కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ ఉయ్యూరు సాంబిరెడ్డి అన్నారు. తెలుగు కళావాహిని, జీఆర్‌కే పోలవరపు సాంస్కృతిక సమితి, కళాభారతి, ఎక్స్‌రే సాహిత్య సంస్థల ఆధ్వర్యంలో శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ వ్యవహారిక భాషోద్యమ పోరాట యోధుడు గిడుగు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. బోడి ఆంజనేయరాజు మాట్లాడుతూ బాల్యం నుంచే తెలుగులో విద్యాబోధన జరగాలన్నారు. తెలుగు భాషకు సేవలందిస్తున్న మాడుగుల రామకృష్ణ, కేవీఎల్ఎన్ శర్మ, కోగిలి రాజశేఖర్, సామినేని శైలజ, డి.శ్రీవల్లి ఆనంద్, సినీ నటుడు లింగాల రామతీర్థలను సత్కరించారు. వీరభద్రరావు, చిట్టిబాబు, డేవిడ్ రాజు, కళాకారులు పాల్గొన్నారు.

విద్యుత్తు కార్మికుల సమస్యలపై 9న 'చలో విజయవాడ'

ఐక్యత చాటుతున్న నాగరాజు, బాలకాశి, బాలాజీ, రవీంద్రనాథ్, శ్రీనివాసరావు తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: విద్యుత్తు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 9న 'చలో విజయవాడ' నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు కాంట్రాక్ట్ వర్కర్స్ ఐకాస ఛైర్మన్ కట్టా నాగరాజు, కన్వీనర్ ఎం.బాలకాశి తెలిపారు. శనివారం హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వహించిన సీపీడీసీఎల్ ప్రాంతీయ సదస్సులో వారు మాట్లాడారు. ఒప్పంద కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, తెలంగాణ తరహాలో కార్మికులను సంస్థలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. థర్డ్ పార్టీ విధానాన్ని రద్దు చేసి నేరుగా వేతనాలు చెల్లించడం ద్వారా యాజమాన్యానికి సుమారు రూ.200 కోట్లు మిగులుతాయన్నారు. కార్మికులు పదవీ విరమణ పొందినప్పుడు రూ.10 లక్షల బెనిఫిట్స్ ఇవ్వడంతో పాటు కార్పొరేట్ వైద్య సేవలు అమలు చేయాలని కోరారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని, పీఆర్సీ కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఐకాస కోకన్వీనర్ బాలాజీ, ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, ఐకాస నాయకులు మణిపాల్, నాగరాజు, ఎం.బాలకృష్ణ, గణపతి, సందీప్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాగమాలిక పాటల హరివిల్లు సీజన్-2లో భాగంగా యల్లాప్రగడ శ్రీనివాస్, నెల్సన్ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కౌతాపూర్ణానంద కళావేదికలో శనివారం నిర్వహించిన సినీ సంగీత విభావరి శ్రోతలను అలరించింది. గాయకులు దండు చంద్రశేఖర్, మూర్తి, బాలు, శ్రీనివాస్, రజని, సుకన్య, మల్లీశ్వరి తదితరులు పాటలు ఆలపించారు. అతిథులుగా పాల్గొన్న పరుచూరి విజలక్ష్మి, చింతకాయల చిట్టిబాబులు నిర్వాహకులు శ్రీనివాస్‌ను సత్కరించారు.

యువతిపై దాడి

మధురానగర్, న్యూస్‌టుడే: సహజీవనం చేస్తున్న మహిళతో మనస్పర్థల కారణంగా దూరంగా ఉంటూ ఆమె ఇంటికి వెళ్లి కర్రతో దాడి చేసిన యువకుడిపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. న్యూఆర్ఆర్‌పేటకు చెందిన యువతికి భర్త చనిపోగా.. షేక్ రాజా అహ్మద్ అనే యువకుడితో సహజీవనం చేస్తోంది. వీరికి ఒక పాప. మనస్పర్థల కారణంగా వీరిద్దరూ పెద్దల సమక్షంలో 2021లో విడిపోయారు. అప్పటి నుంచి అప్పుడప్పుడు రాజా అహ్మద్ ఈమె ఇంటికి వచ్చి గొడవ చేసేవాడు. శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో యువతి ఇంటికి వచ్చి దుర్భాషలాడుతూ కర్రతో దాడి చేసి తలపై కొట్టాడు. గాయపడ్డ యువతిని ఆసుపత్రికి తరలించారు.

నాగార్జున పుట్టినరోజు వేడుకలు

గాంధీనగర్: హీరో అక్కినేని నాగార్జున పుట్టినరోజు వేడుకలు అక్కినేని నాగార్జున యువసేన అధ్యక్షుడు ఎన్.సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం గాంధీనగర్‌లో ఘనంగా జరిగాయి. కేక్ కోసి అనంతరం అనాథలకు పాలు, పండ్లు, రొట్టెలు అందజేశారు. నాగార్జున నటించిన వందో చిత్రం విజయవంతం కావాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు. టి.శేఖర్, బి.రాధాకృష్ణ, కె.ప్రభాకర్, లక్ష్మణ్, బాషా, ఎ.చిన్ని, ఎం.విజయకృష్ణ, కె.వాసు, గణేష్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

టెట్ నుంచి మినహాయించండి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: స్పెషల్ టెట్ నోటిఫికేషన్‌లో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఎటువంటి ఉపయోగం లేకపోవటంతో యూటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సెప్టెంబరు 3న చలో విజయవాడ చేపడుతున్నామని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం యూటీఎఫ్ హాలులో చలో విజయవాడ గోడపత్రిక ఆవిష్కరించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమిళనాడులో లాగా రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి విద్యా హక్కు చట్టం సెక్షన్ 23 (1)కు సవరణ చేసేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి మనోహర్‌కుమార్ మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య మాట్లాడుతూ పెద్దఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు.

చేతివృత్తిదారుల సమస్యలు తీర్చండి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: చేతివృత్తిదారుల జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో నిధులు కేటాయించి వారి సంక్షేమం కోసం ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని చేతివృత్తిదారుల సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా సమితి డిమాండ్ చేసింది. శనివారం ఉదయం లెనిన్ కూడలిలో సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా చేశారు. సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు మాట్లాడుతూ చేతి వృత్తిదారులకు ఉప ప్రణాళిక ఏర్పాటు చేసి దానికి చట్టబద్ధత కల్పించాలని కోరారు. వృత్తుల వారీగా నిధులు మంజూరు చేసి ఖర్చు చేయాలని కోరారు. రజకులను ఎస్టీ జాబితాలో చేరుస్తానంటూ చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్క రజక కుటుంబానికి 300 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 50 ఏళ్లు నిండిన చేతివృత్తిదారులందరికీ పెన్షన్ ఇస్తానని, ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం చేసి ఇస్తామని చెప్పిన హామీ ఇప్పటికీ నెరవేరలేదన్నారు. వారికి రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాఖ్య జిల్లా అధ్యక్షుడు తాడి పైడయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాచాకుల శ్రీనివాసరావు, బుద్ధారపు వెంకట్రావు, బీవీ ఆంజనేయులు, ఎ.వెంకట్రామయ్య, గురునాథం, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ మహాసభల విజయవంతానికి పిలుపు

అజిత్‌సింగ్‌నగర్: డీవైఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్ 16వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ విజయవాడ మధ్య నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎంకే బేగ్ మున్సిపల్ పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ కార్యదర్శి నిజాముద్దీన్ అధ్యక్షతన మహాసభల ప్రచార పత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర విద్యా సామగ్రి పంపిణీ చేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు టి.ప్రవీణ్ మాట్లాడుతూ డీవైఎఫ్ఐ 16వ రాష్ట్ర మహాసభలు సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో నెల్లూరులో జరుగుతాయని తెలిపారు. పాఠశాలల్లో మెరుగైన మరుగుదొడ్లు, అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని నాయకులు డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివలింగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

దాడి ఘటనపై విచారణకు డిమాండ్

సూర్యారావుపేట: విశాఖపట్నంలో లారీ డ్రైవర్‌పై జరిగిన దాడి ఘటనకు సంబంధించి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలోని కొంత భాగాన్ని మాత్రమే ఆధారంగా చేసుకుని ఏఎంవీఐను బాధ్యులుగా నిర్ధారించటం సరికాదని ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ సాంకేతిక అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ప్రవీణ్, ఎండీఎల్ సిద్ధిక్ పేర్కొన్నారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్.ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు వెలుగులోకి రాకముందే సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న పరిమిత దృశ్యాల ఆధారంగా ఒక ప్రభుత్వ ఉద్యోగిని దోషిగా చిత్రీకరించటం సరికాదన్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి ఫుటేజీ, అందుబాటులో ఉన్న సీసీటీవీ దృశ్యాలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, ఘటనకు ముందు తరువాత జరిగిన పరిణామాలు అన్నింటినీ సమగ్రంగా పరిశీలించి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఆయన పోలీసు అధికారులను కోరారు.

తాపీ కార్మికుడి మృతి

మధురానగర్, న్యూస్‌టుడే: న్యూరాజరాజేశ్వరీపేట అపార్ట్‌మెంట్‌లోని వాటర్ ట్యాంక్‌పై పడుకునేందుకు ఎక్కుతూ కాలుజారి కింద పడిపోయిన నరసింహారావు(36) మృతి చెందినట్లు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. నరసింహారావుకు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. మనస్పర్థల కారణంగా భార్యను వదిలి తండ్రి వెంకటేశ్వరరావు వద్ద ఉంటున్నారు. తాపీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చిన తరువాత తాను ఉంటున్న అపార్ట్‌మెంట్ పైకి వెళ్లి అక్కడ వాటర్ ట్యాంక్‌పై పడుకుంటారు. శుక్రవారం సాయంత్రం 6.30 గంటల సమయంలో వాటర్‌ట్యాంక్ ఎక్కుతుండగా కాలు జారి కింద పడిపోయారు. తీవ్ర గాయాలైన ఇతనిని ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని తండ్రి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

In The Court of The Hon'ble XII Additional District Judge at Vijayawada
A.S.No.153 of 2024
Between:
M.Syam and Another ... Appellants
And
Sumanam Sri Lakshmi and 2 others ... Respondents
Respondent No 2: Sumanam Sri Krishna, S/o. Late Rama Krishna Sharma, R/o. D.No. 20-6-110/B, Rama Lingeswara Pet, Vijayawada, NTR District.
Respondent No 3: Sumanam Venkata Subrahmanya Sai Kumar, S/o. Sri Krishna, R/o. D.No. 20-6-110/B, Rama Lingeswara Pet, Vijayawada, NTR District.
పై నెంబరు దావాలోని మీరు ప్రతివాదిగా ఉన్నారు. శ్రీ కోర్టు సమన్సు (Notice) పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తము ది. 01-09-2026 తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఈ రోజు ఉదయం 10-30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా హాజరై ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకోవలెను. లేనిచో ఈ దావా మీకు వరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది: 01-09-2026
// కోర్టువారి అనుమతితో//
ఇట్లు: Ch.Gopal Rao
Chakka Bhanu Varma, Advocates
D.No. 30-9-7, A.B.Homes, F.F-2, Namburi Vaari Veedhi, Durga Agrahram, Vijayawada-2
Cell No: 86868 72753

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

STOCK MARKETలో
డబ్బులు సంపాదించడం ఎలా?
తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించడం ఎలా?

SEND "HI"
630 323 5744
for Free Pass
FREE SEMINAR
AUGUST 30th SUNDAY
11 am, 3 pm, 7 pm
ILAPURAM CONVENTION CENTRE
HANUMANPET, VIJAYAWADA
KRISHNA KAILAS
703 280 4888
703 280 5888

శ్రద్ధాంజలి

జననం 20-08-1939 (శనివారం)
మరణం 26-08-2026 (బుధవారం)
శ్రీ నందిగం రామ మోహన రావు గారు
వేంపాడు గ్రా॥ పెదపాడు మండలం, ఏలూరు జిల్లా.
మీ మరణం మాకు తీరని లోటు.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాము...
కుటుంబ సభ్యులు మరియు బంధువులు
నందిగం వెంకట రమణ - 94413 17816, 94949 95000

(c) eenadu

AUTO

VEHICLES WANTED

వాహనాలు అద్దెకు కావలెను
(CNG / Electrical / Diesel)
విజయవాడ, గుంటూరు, తెనాలి, మచిలీపట్నం, భీమవరం, విస్సన్నపేట, ఏలూరు పట్టణాలలో ప్రముఖ 3PL కంపెనీకి నెలవారీ అద్దె ప్రాతిపదికన క్రింద పేర్కొనబడిన 40 వాహనాలు కావలెను.
TATA Ace Vehicles
Dost Type Vehicles
APE Vehicles
సంప్రదించండి:
9581234400
8297011234

CAR DECORS

ఏలూరు, సత్రంపాడు
శ్రీ కార్ టెక్
కార్ యాక్సరీస్, స్పేర్ పార్ట్స్, టైర్స్, మెకానిక్ షాపులోని మిషనరీ, ఫర్నీచర్, షెడ్డుతో సహా విడివిడిగా అమ్మబడును.
94949 43355

BUSINESS SERVICES

పాత క్రీమ్ సపరేటర్స్ (పాల మిషన్లు) ఎంత పాతవి అయినా, ఏకండీషన్‌లో ఉన్నను కొనబడును. ✆ 78149 95153, 98663 69669.

VZA, లబ్బీపేట పైడయ్యవీధి శ్రీ పద్మశాలీయ కళ్యాణమండపం నూతన హంగులతో కారు పార్కింగ్ సౌకర్యంతో కలదు. ఈవెంట్ మేనేజర్స్ కూడా సంప్రదించగలరు. ✆ 98496 13382.

కార్తికేయ ఎకో క్యారీ బ్యాగ్స్: మావద్ద అన్ని రకాల క్యారీబ్యాగ్స్‌తో బాటు బయో క్యారీ బ్యాగ్స్ కూడా లభించును. మెడికల్ షాప్స్‌కు బల్క్‌గా సప్లై కలదు. ✆ 98667 84021

BUSINESS OFFER

శ్రీ లాంచింగ్ ప్రొడక్ట్ బేసిడ్ ఇన్వెస్ట్‌మెంట్, బైనరీ బిజినెస్ కాన్సెప్ట్ స్త్రీ/పు. నిరుద్యోగులు, MLM, మార్కెటింగ్ లీడర్స్ లక్షల్లో వీక్లీటీమ్ సంపాదన. ✆ 7013203996.

FOR SALE

విజయవాడ పాత గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక హనుమాన్‌పేట ఆంధ్రరత్న రోడ్‌లోని అన్నపూర్ణ నిలయంలో 30గ|| 1st ఫ్లోర్ (కమర్షియల్) అమ్మబడును. 94900 68681.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified Co. Household Goods Shifting any time any where ✆ 97043 64389.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

Tarun Slab Leakage Work ★ 25yrs Exp. ★ 5yr Waranty ★ Bathroom Leakage Grouting Epoxy Works ✆ 94940 02285, 99516 07504.

EDUCATION

HOME TUITIONS

Sri Gayathri Tutions, 3rd to Intermediate, CBSE & State, IIT online & offline. Contact : 90141 40690.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Victory Online & Home Tuitions LKG to PG ★ All Subjects NEET, IIT Tutors available. Ph: 99898 94322

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG All Objective సబ్జెక్ట్స్. NEET, IIT ట్యూటర్స్‌కు. ✆ 92900 05677, 74165 35749.

FINANCIAL SERVICES

లేక్వ్యాండ్ కంపెనీ - అన్నిలోన్లు ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ. ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్. 8961920779

మీ ఇళ్లు బిల్డింగ్స్ కాంప్లెక్స్‌ల మీద తనఖా పద్ధతిలో రూ.1 వడ్డీకి ఫైనాన్స్ ఇప్పించబడును. వేరే ఏ బ్యాంకులో ఉన్ననూ విడిపించబడును. ✆ 83099 11995

HOME NEEDS

PEST CONTROL

Tarun Pest ★25yrs Exp. 5yrs Warranty ★ Smell Less ★ Bayers Chemical (Pest & Other Insects Control). ✆ 94940 02285, 99516 07504.

INDUSTRY

MACHINERY FOR SALE

SALE
- Fully Operating Electric Cable & Wire Manufacturing Plant
- Complete set of Machinery & Equipment
- Excellent Working Condition
- Ready for Immediate Production

Palakol, Contact
94901 10560
94406 14638

REAL ESTATE

VJA-HYD-NH65కి ఇరువైపులా & లోపల భూములు, అమరావతి రాజధాని పరిధిలో భూములు కొనదలచినవారు సంప్ర. ✆ 93906 13689

CRDA ప్లాట్స్, డూప్లెక్స్‌విల్లాల ఔటర్‌రింగ్‌రోడ్డు, వెస్ట్‌బైపాస్, గన్నవరం ఎయిర్‌పోర్ట్ సమీపంలో IT, Edu, మెడికల్ HUB, లోన్ సౌకర్యంకలదు. ✆ 98490 79557

FLAT FOR SALE

KANURU

కానూరు ఉమాశంకర్‌నగర్ 3వలైన్ గ్రూప్‌హౌస్ D.No. 5-640 1st ఫ్లోర్‌లో 621 Sft. గల డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ అమ్మబడును. ✆ 89775 78455.

3BHK న్యూ డీలక్స్ ఫ్లాట్స్ అన్నిసౌకర్యాలతో 100% బ్యాంక్‌లోన్‌తో గృహప్రవేశానికిసిద్ధంగా కలవు. బల్లెంవారివీధి, కానూరు ✆ 97017 98726, 89196 79256

3 BHK & 4 BHK
2500 Sft Floorwise
LUXURY FLATS
for SALE
Amaravathi Colony, Near Kennedy School, Kanuru.
✆ 7075017255
9348644833

న్యూ 3BHK ఇండిపెండెంట్ (E/F) ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. నారాయణ స్కూల్ దగ్గర, కానూరు, విజయవాడ. ✆ 81215 13191, 94915 85282

కానూరు మురళీనగర్ అక్షయ మెడోస్‌లో New 3 BHK Flats వెస్ట్ 1400 Sft. కబోర్డ్స్‌తో రూ. 55 లక్షలు. ✆ 89195 70872, 96428 47736.

TADIGADAPA

తాడిగడప, బందరు రోడ్డుకు చేరువలో ఫుల్లీ ఫర్నిష్డ్ తూర్పు ఫేసింగ్ 3BHK (1450 S.ft.) Flat అమ్మకం. స్పేసియస్ కార్ పార్కింగ్ ✆ 87900 13336

VRసిద్ధార్థ Engg కాలేజ్‌ఎదురు, పద్మజనగర్ (తాడిగడప)లో న్యూ3BHK ఫ్లాట్ 1800 Sft అమ్మబడును. రెడీటుఆక్యుపై ✆ 96180 00234, 94400 31268

RAMAVARAPPADU

2BHK and Pent house for sale 1000 sft each at Gunadala Jn. Near Ramgopal theater Indira priyadarsani street : ✆ 92469 77734, 76750 25515

TADEPALLI

Flat For Sale @ Undavalli Vijayawada 2 BHK Flat 1100 Sft, 1st Floor E/F UDS 50 Syd's Car Parking Near SBI Bank, Undavalli Prime location Suits for Residence/ Investment Ct: 98498 49454, 98482 08928

విజయవాడ తాడేపల్లి/ మంగళగిరిలో 2/3/4 BHK Flats for Sale. with రీజనబుల్ ప్రైస్. నో మీడియేటర్స్. ప్లీజ్ కాల్. ✆ 98480 82879.

SATYANARAYANAPURAM

2 BHK Flat for Sale in Ist Floor, Dwarakamayi Residency, Kakaraparthivari St., Satyanarayanapuram, VJA. Genuine Buyers only contact: 9703200573.

VJA, S.N.పురం, చల్లపల్లివారివీధి బృందావనం రెసిడెన్సీ ప్రక్కన D.No:23-6-23లో తూర్పుఫేస్1st ఫ్లోర్‌లో 2BHK ఫ్లాట్ కార్‌పార్కింగ్‌తో అమ్మకం. 93470 76847

GENERAL

Sale 4BHK E/F 5th Floor Ready 2 Occupy Luxury Flats @ VijayaCon Square Gurunanak Colony Near Ushodaya. Ph: 97043 20000, 94945 30066

LUXURY FLATS FOR SALE
@ TADEPALLI
SITE 1477 YARDS
TOTAL FLATS 10 ONLY
EACH FLAT 4550 SQ.FEETS
UDS 137 YARDS
(incloud 3 car parkings)
20X15 BED ROOMS 4
10X16 & 10X8 BATH ROOMS 4
20X15 KITCHAN
20X15 DINNING
20X15 DRAWING HALL
20x10 HOME THEATER
60X17 LIVING HALL
PRIME LOCALITY BESIDE SIT OFFICE
PRATHURU ROAD, TADEPALLI
Contact:
gn fab DOORS & WINDOWS
Cell : 9246495788/99

3BHK ఫ్లాట్ అమ్మకం. 3&5ఫ్లోర్స్ కలవు. ఫ్లై: 1350 S.Ft. మొ:1795 S.Ft. F.నెం: 147, ట్రెండ్‌సెట్‌మెడోస్, మధురానగర్, VJA ✆ 89777 88889, 89777 77797

StarBucks ఎదురుసందు SBH కాలనీ, వాటర్‌ట్యాంక్ రోడ్డు, గురునానక్ కాలనీ, ప్లాట్ 6. ఫ్లై:1870, మొ:2425, 3B/Rఫ్లాట్ అమ్మకం✆ 89777 88889, 8977777797

PREMIUM LUXURY 3 BHK FLATS FOR SALE
Sai Madhav Residence
Veterinary Colony, Road No. 3, Vijayawada.
✆ 76740 73536
97004 01007

VJA Old 5రూట్ మెట్రోపాలిటన్ హోటల్‌రోడ్డు M.S.N.సన్‌షైన్ న్యూఅపార్ట్‌మెంట్ E/F,N/F 3BHKలగ్జరీ ఫ్లాట్స్ 1845Sq.Ft, ఫుల్‌ఫర్నిష్డ్, కార్‌పార్కింగ్ 8977477477, 8977899899

MidValley City అపార్ట్‌మెంట్‌లో 13th ఫ్లోర్ ఎవరెస్ట్ బ్లాక్ నందు 3BHK,1950 Sft కార్ పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మబడును. 9866871450

గన్నవరం: కిరణ్ విజన్-2లో 3BHK ఫ్లాట్- 75,00,000/- కిరణ్ విజన్-3లో 2BHK ఫ్లాట్స్ - 55,00,000/- అమ్మకమునకు కలవు. ✆9866669123

VZA, Old 5 No Citybus Route, Near Bank Colony Bus stop, Chaitanya Apartment No.5, 1st Floor, 2BHK Flat for Sale, No Parking & Lift. Ph:99631 11302

Flat for Sale 3BHK 1473Sft, 3rdFloor 7YRS Old, With All Amenities 304, A Block, Green Park Avenue@ Ramachandra Nagar,(Ballem St.) VJA ✆ 9823667627

Moghalrajpuram 3BHK Fully Furnished, Lift, Car Parking. East Facing 16 Years Old for Sale. ✆ 98481 11659

2BHK Flat 402 N/F Car Parking. Sri Lailadevi Nilayam, Old Eenadu Backside, Patamata Lanka VJA-10, for Sale. ✆ 98496 75007, 90005 71777.

విజయవాడ క్రొత్త గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర, NTRకాలనీలో, New 4BHK ప్రీమియం ఫ్లాట్ (3200Sft) ఫ్లోర్‌కి 1ఫ్లాట్ అమ్మబడును. ✆ 94401 85513

